జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 26 ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 229 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# టూర్... డర్!

- సమ్మర్‌లో కశ్మీర్ వెళ్లేందుకు పర్యాటకుల ప్లాన్
- భారీగా రద్దయిన వేసవి ప్రయాణాలు
- గత రెండురోజుల్లో తారుమారైన పరిస్థితులు
- ప్రత్యామ్నాయంగా సిమ్లా, కేరళ తదితర ప్రాంతాల ఎంపిక
- నగర పర్యాటక రంగంపై భారీ ప్రభావం

పహల్గాం ఉగ్రదాడితో
## భయాందోళన

**హైదరాబాద్/అమరావతి**

కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి పర్యాటక రంగంపై పిడుగుపాటుగా మారింది. నగర నుంచి కాశ్మీర్‌కు వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్న పర్యాటకులు తమ ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు. గత రెండు రోజుల్లోనే పదుల సంఖ్యలో బుకింగ్‌లు రద్దయినట్లు నగరానికి చెందిన పలు ట్రావెల్స్ సంస్థలు వెల్లడించాయి. ఇటీవల పిల్లలకు వేసవి సెలవులు ప్రకటించడంతో వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు నగర వా సులు సన్నద్ధమవుతున్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఊటీ, మనాలి, కొడైకెనాల్, సిమ్లా తదితర ప్రాంతాలతో పాటు ఎక్కువ మంది కశ్మీర్ వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. అనూహ్యంగా పహల్గాంలో పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడి నేపథ్యంలో పర్యటనలను రద్దు చేసుకుంటున్నారు. కోవిడ్ అనంతరం పర్యాటకరంగం అనూహ్యంగా విస్తరించింది. హైదరాబాద్ నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లేవారి సంఖ్య పెరిగింది. దక్షిణమధ్య రైల్వే ఆధ్యాత్మిక టూర్ల కోసం ప్రత్యేకంగా భారత్‌గౌరవ్ రైళ్లను నడుపుతోంది. హైదరాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి అన్ని ప్రధాన నగరాలకు కనెక్టివిటీ పెరిగింది. సుమారు 70 నగరాలకు విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో గత మూడేళ్లుగా టూరిస్టులు పెరిగారు. ఏటా లక్షలాది మంది వివిధ ప్రాంతాలకు ప్రయాణం - మిగతా3లో



ఉగ్రదాడులను నియంత్రించడంలో
# మోదీ ప్రభుత్వం విఫలం

- అన్నివర్గాల వారికి సమాన న్యాయం చేయాలనేది కాంగ్రెస్ సిద్ధాంతని
- బీజేపీ సొంత రాజ్యాంగం అమలు చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని
- 50 శాతం రిజర్వేషన్ ఎత్తి వేసి.. అవసరమైన మేరకు అమలు చేయాలి
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**అమరావతి**

భారత రాజ్యాంగ సంరక్షణ కోసం తమ పార్టీ నేతలు ఉద్యమిస్తున్నామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఏప్రిల్ 9వ తేదీన అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ న్యాయపథ్‌పై నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఏపీలో ఈ న్యాయపథ్ ద్వారా వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. బీజేపీ సొంత రాజ్యాంగం అమలు చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఏపీసీసీ ఎగ్జిక్యూటివ్ - మిగతా3లో

ఉగ్రవాదంపై పోరులో కేంద్రానికి
# అండగా ఉంటాం

- స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు
- ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పేలా కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా కట్టుబడి ఉంటాం
- పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి తనను తీవ్ర ఆవేదనకు గురిచేసింది
- ఉగ్రవాదులది పిరికిపంద చర్య
- హింసను ఖండిస్తున్నాం
- పహల్గామ్ బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తాం



**అమరావతి**

ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రభుత్వం అండగా నిలుస్తారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పేలా కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని అన్నారు. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని ముఖ్యమంత్రి అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈమేరకు తన సంఘీభావాన్ని తెలిపారు. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అని, హింసను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. పహల్గామ్ బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలిపారు. భారతదేశ భద్రతను కాపాడే విషయంలో మోదీ నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. మే 2వ తేదీన చేపట్టే రాజధాని పనుల పున:ప్రారంభానికి ప్రధాని నరేంద్రమోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధాని మోదీ.. రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అమరావతిలో పచ్చదనం పెంచేందుకు - మిగతా3లో



పాక్ పౌరులను తక్షణమే
## వెనక్కి పంపించండి

- అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అమిత్ షా ఫోన్
- వీళ్లను రెండు రోజుల్లో వెళ్లిపోవాలని పోలీసులు సూచించినట్లు సమాచారం.
- పాక్ పౌరులకు సంబంధించిన వివరాల పోలీసులు ఆరా

పిఠాపురంలో 100 పడకల
# ఆసుపత్రికి శంకుస్థాపన

- వ్యవసాయ యంత్ర పరికరాలు, మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ
- బిజీబిజీగా గడిపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**పిఠాపురం**

పిఠాపురంలో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రి భవనానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రూ.34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ ఆసుపత్రిలో రెండు కొత్త బ్లాకులు, ఓపీ వార్డు, మార్చురీ వార్డు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, అధునాతన మెషీన్లు అందుబాటులోకి రానున్నాయి. ఆసుపత్రి నిర్మాణం ద్వారా పిఠాపురం నియోజకవర్గంలోని 3 లక్షల మంది ప్రజలతోపాటు ఆరు పరిసర మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్టు ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. - మిగతా3లో



ఇరు దేశాలు
## సంయమనం పాటించాలి

- భారత్, పాకిస్థాన్‌లకు ఐక్యరాజ్యసమితి సూచన
- ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోంది
- 'జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోంది
- ఇరుదేశాల మధ్య ఏదైనా సమస్య ఉంటే శాంతియుత చర్చలతో వాటిని పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నాం

# యుద్ధం వస్తే.. ఎవరి బలం ఎంత.. సైన్యం ఎంత




న్యూఢిల్లీ : భారత్ పాక్ మధ్య ఇప్పుడు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొనగా.. తాజాగా పహల్గామ్ ఉగ్రదాడతో అవి తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్‌పై అనేక ఆంక్షలు విధించిన భారత్.. కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశమై 5 కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో సింధూ జలాల పంపిణీ ఆపడం, పాక్ వాసులకు వీసాల రద్దు, అట్టారీ సరిహద్దు మూసివేత, భారత్‌లోని పాక్ అధికారుల తొలగింపు, ఇస్లామాబాద్‌లోని భారత అధికారులను వెనక్కి రప్పించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలకు ప్రతీకారంగా భారత్‌పై పాక్ కూడా అలాంటి నిర్ణయాలే తీసుకుంది. సిమ్లా ఒప్పందం రద్దు, భారత్‌తో వాణిజ్య సంబంధాలు తెంచుకోవడం, పాక్ ఎయిర్‌స్పేస్‌ను భారత్ ఉపయోగించుకోకుండా అడ్డుకోవడం, భారతీయులకు సార్క్ వీసాలు రద్దు, ఇస్లామాబాద్‌లోని భారత దౌత్య అధికారుల తగ్గింపు సహా పలు నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొంది.భారత్‌తో పోల్చుకుంటే పాకిస్తాన్ జనాభా పరంగా, సైనిక పరంగా, ఆయుధాల పరంగా, ఆర్థిక పరంగా, రాజకీయ పరంగా, అంతర్జాతీయ సహకారం పరంగా అన్ని రంగాల్లో వెనకబడే ఉంది. ఇప్పటికే అడుక్కుతినే స్థాయిలో ఉన్న పాకిస్తాన్.. భారత్‌తో యుద్ధం వస్తే ఇంకా పాతాళానికి పడిపోతుందనే విషయం తెలిసినా.. ఆ దేశం కవ్వింపు చర్యలకు దిగుతూనే ఉంది. విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటిపోయి.. రోజు గడవాలంటే విదేశాలు, విదేశీ సంస్థలు, అంతర్జాతీయ సంస్థల వద్ద చేతులు చాచి అడుక్కుంటోంది. పాక్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర పతనావస్థలో ఉంది. మరోవైపు.. అంతర్గతంగా పాక్‌లో అనేక రాజకీయ, వేర్పాటువాద సవాళ్లు ఉన్నాయి. ప్రభుత్వం, సైన్యం మధ్య కూడా సఖ్యత లేదు. ఒకవైపు ప్రత్యేక దేశం కోసం ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న బలూచిస్తాన్.. ఇటీవలి కాలంలో పాక్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ఇలాంటి సమయంలో భారత్‌తో యుద్ధం అంటే పాకిస్తాన్ ఇంకా నష్టపోవాల్సిన పరిస్థితే ఉంటుంది.మరోవైపు.. సైనిక పరంగా, ఆయుధాల పరంగా, రక్షణ శాఖ బడ్జెట్ పరంగా చూస్తే.. భారత్‌తో అసలు పాకిస్తాన్ పోటీపడే స్థితిలో కూడా లేదు. భారత్ వద్ద 14 లక్షల మంది సైనికులు ఉండగా.. పాకిస్తాన్ వద్ద కేవలం 6.5 లక్షల మంది సైన్యం మాత్రమే ఉంది. ఇక రిజర్వ్ ఫోర్స్‌లు భారత్ వద్ద 11 లక్షలు ఉండగా.. పాకిస్తాన్‌కు కేవలం 5 లక్షలు మాత్రమే ఉంది. 2024లో భారత రక్షణ బడ్జెట్ 81 బిలియన్ డాలర్లు కాగా.. పాకిస్తాన్ రక్షణ బడ్జెట్ 11 బిలియన్ డాలర్లు మాత్రమే కేటాయించారు. ఫైటర్ జెట్‌లు (సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్) భారత్ వద్ద 600 కంటే ఎక్కువ ఉండగా.. పాకిస్తాన్ వద్ద 350 (జేఎఫ్-17, ఎఫ్-16, మిరాజ్) ఉన్నాయి.యుద్ధ ట్యాంకులు భారత్ వద్ద 4,500కు పైగా ఉండగా.. పాక్ వద్ద కేవలం 2,400 మాత్రమే ఉన్నాయి. నౌకా శక్తిలో భారత్ వద్ద 1 ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్, డిస్ట్రాయర్స్, సబ్‌మెరైన్లు ఉన్నాయి. కానీ పాకిస్తాన్ వద్ద నౌకా శక్తి పరిమిత సంఖ్యలోనే ఉంది. ఇక న్యూక్లియర్ ఆయుధాలు భారత్ వద్ద 160 నుంచి 170 ఉన్నట్లు అంచనా ఉండగా.. అదే పాకిస్తాన్ వద్ద 160 నుంచి 165 అణ్వాయుధాలు ఉన్నట్లు అంచనా ఉంది. ఈ ఒక్క అణ్వాయుధాల విషయంలో మాత్రం భారత్‌ను ఢీకొట్టే సత్తా పాకిస్తాన్‌కు కనిపిస్తోంది. మిస్సైల్ శక్తిలో భారత్ వద్ద అగ్ని, బ్రహ్మోస్ వంటి అగ్రశ్రేణి బాలిస్టిక్ క్షిపణులు, క్రూయిజ్ మిస్సైళ్లు ఉన్నాయి. అదే పాక్ వద్ద షాహీన్, గౌరీ, బాబర్ మిస్సైళ్లు ఉన్నాయి.పహల్గామ్ ఉగ్రదాడిని భారత్ చాలా తీవ్రంగా పరిగణిస్తోంది. అంతేకాకుండా ఈ దాడి చేసిన ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి మట్టిలో కలిపేస్తామని.. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర హెచ్చరికలు చేశారు. కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇలాగే తీవ్రంగా స్పందించారు. నేరుగా యుద్ధమార్గాన్నే ఎంచుకోకుండా భారత్ పలు దౌత్య, ఆర్థిక పరంగా చర్యలు తీసుకుంటోంది.యుద్ధం విషయంలో భారత్ పెట్టుకున్న రూల్ మాత్రం ఎన్నటికీ మారదు. మొదట ప్రత్యర్థి దాడి చేస్తేనే.. దానికి ప్రతిస్పందించడం తప్ప.. భారత్ ఎన్నడూ మొదట యుద్ధానికి కాలు దువ్వదు. ప్రస్తుతం ఇరు దేశాల సరిహద్దుల వద్ద పర్యవేక్షణ పెరిగినా, సైన్యం, ఆయుధాలను మోహరించినా.. యుద్ధం జరగడం అనేది చివరి పరిష్కారంగా మాత్రమే రెండు దేశాలు భావిస్తున్నాయి. ఎందుకంటే ఒకసారి యుద్ధం గనక ప్రారంభమైతే.. రెండు దేశాలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. సైనిక పరంగా పాక్ కంటే అత్యంత బలంగా ఉన్న భారత్.. పాక్ కవ్విస్తే తప్ప యుద్ధభూమిలో అడుగుపెట్టదు. అయితే పాక్ వద్ద అణ్వాయుధాలు భారీగా ఉండటం.. తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకసారి అణ్వాయుధాలు ప్రయోగిస్తే.. దాని వల్ల కలిగే నష్టం ఊహించడం కూడా చాలా కష్టంగా ఉంటుంది.

# తాష్కెంట్ ఒప్పందానికీ చెల్లుచీటీ!


**వైదొలిగే యోచనలో పాక్.**

**అంతర్జాతీయంగా 'కశ్మీర్ రచ్చ' కోసమే.**




భారత్, పాకిస్థాన్ మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. కశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రవాదుల దుశ్చర్యను నిరసిస్తూ సింధు నదీ జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేయడం, అందుకు బదులుగా 1972 నాటి సిమ్లా అగ్రిమెంటు అమలును పాక్ సస్పెండ్ చేయడం తెలిసిందే. తాష్కెంట్ ఒప్పందం నుంచి కూడా వైదొలగాలని పాక్ తాజాగా యోచిస్తోంది. 1965లో ఇండియాతో తలెత్తిన యుద్ధానికి ముగింపు పలికేందుకు పాక్ 1966లో తాష్కెంట్ (ఉజ్బెకిస్థాన్) శాంతి ఒప్పందానికి తలూపింది. నాటి సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వంతో 1966 జనవరి 10న తాష్కెంట్ వేదికగా భారత్, పాక్ మధ్య ఈ చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. నాటి భారత ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి, పాక్ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ ఖాన్ ఈ డిక్లరేషన్ మీద సంతకాలు చేశారు. నాటి సోవియట్ రాజకీయవేత్త అలెక్సీ కోసిజిన్ ఈ కార్యక్రమానికి సోవియట్ ప్రతినిధిగా హాజరయ్యారు. భారత్, పాక్ ఇరు దేశాలూ తమ సైనిక బలగాలను ఉపసంహరించుకుని వాటిని యుద్ధానికి ముందు నాటి స్థానాలకు మళ్లించడం, ఒక దేశ అంతర్గత వ్యవహారాల్లో రెండో దేశం జోక్యం చేసుకోకుండా నివారించడంతోపాటు దౌత్య, ఆర్థిక సంబంధాలను పునరుద్ధరించడం వంటివి ఈ డిక్లరేషన్ ప్రధానాంశాలు. అయితే కశ్మీర్ వివాద పరిష్కారంలో తాష్కెంట్ ఒప్పందం విఫలమైంది. 1971లో భారత్, పాక్ నడుమ మరో యుద్ధం సంభవించడం, బంగ్లాదేశ్ అవతరణ పరిణామాలతో 1972లో సిమ్లా ఒప్పందం కుదిరింది. అలా కశ్మీర్లో నియంత్రణ రేఖ ఏర్పాటైంది. అప్పట్నుంచి భారత్, పాక్ ద్వైపాక్షిక సంబంధాల్లో సిమ్లా అగ్రిమెంటుకు ప్రాధాన్యం పెరగడంతో తాష్కెంట్ ఒప్పందం కొన్ని దశాబ్దాలుగా మరుగునపడింది. సిమ్లా అగ్రిమెంటుకే విలువ ఇవ్వకుండా పక్కకు తప్పుకున్న పాక్ తాజాగా ఆరు దశాబ్దాల నాటి తాష్కెంట్ ఒప్పందం నుంచి వైదొలగాలని యోచించడం పెద్ద విశేషమేమీ కాదు. కాకపోతే పాక్ వైఖరిని గమనించడానికి ఇదొక ఉదాహరణ. చారిత్రకంగా ప్రాధాన్యమున్న శాంతిపరమైన బాధ్యతలను నెరవేర్చకుండా తప్పుకోవడం, కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయంగా రచ్చ చేయాలని చూడటం వంటివి పాక్ వ్యూహాలుగా కనిపిస్తున్నాయి. ఇకపై కశ్మీర్ వివాదం ద్వైపాక్షికం కాదని వాదిస్తూనే, ఆ సమస్య పరిష్కారం కోసం తృతీయ పక్షం లేదా అంతర్జాతీయ జోక్యానికి పిలుపు ఇవ్వాలని పాక్ భావిస్తోంది. ఇందులో భాగమే తాష్కెంట్ ఒప్పందానికి పాక్ చెల్లుచీటీ!

# కోడలికి రెండో పెళ్లి చేసి, కన్నీటితో సాగనంపిన 'మామగారు'



కన్నవారిని, ఉన్న ఊరిని వదిలి, కోటి ఆశలతో అత్తింటికి చేరే కోడళ్లను కన్న కూతురిలా చూసుకునే కుటుంబాలు చాలా ఉన్నాయి. కానీ కొడుకు మరణం తరువాత కోడల్ని అక్కున చేర్చుకుని ఆదరించడమే కాకుండా, ఆమెకు మరో జీవితాన్ని ప్రసాదించిన కుటుంబాలు చాలా అరుదుగా ఉంటాయి. అలాంటి ఒక హృద్యమైన కథనం నెట్టింట వైరల్‌గా మారింది. అనేక ప్రశంసలు దక్కించుకుంది. గుజరాత్‌లోని అంబాజీ నివాసి ప్రవీణ్ సింగ్ రాణా. ముదిమి వయసులో ఆదు కుంటాడనుకున్న పెద్ద కుమారుడు సిద్ధరాజ్ సింగ్ అర్థాంతరంగా కన్నుమూశాడు. దీంతో తనతో పాటు కోడలు, నెలల వయస్సున్న చిన్న బిడ్డ అనాథలైపోయారు. కానీ ఇక్కడే ప్రవీణ్ సింగ్ తన పెద్దరికాన్ని చాటుకున్నాడు. కోడలికి తండ్రి స్థానంలో నిలబడ్డాడు. చక్కగా పెళ్లి చేసి అత్తారింటికి సాగనంపాడు. కోడలి, మనవరాల్ని కన్నీటితో సాగనంపడం విశేషంగా నిలిచింది.

**కొడుకు మరణం**

2024లో దీపావళి పండుగ సందర్భంగా ఆకస్మిక గుండెపోటు రావడంతో కన్నుమూశాడు. ఈ సంఘటనతో సిద్ధరాజ్ భార్య కృష్ణ, చిన్నారి దీక్షితతో సహా కుటుంబం మొత్తం దిగ్భ్రాంతికి లోనైంది. ఇక జీవితాంతం భర్తలేకుండా గడపాల్సి ఉంటుందని, తండ్రి లేకుండా తన కుమార్తెను ఎలా పెంచాలంటూ కృష్ణ అంతులేని శోకంలో మునిగిపోయింది. చుట్టుపక్కల సమాజం కూడా అలానే అనుకుంది. కానీ ప్రవీణ్ మనసు వేరేలా ఆలోచించింది. తన కుమార్తెలా చూసుకున్నాడు. సమాజం అభిప్రాయాలను, భయాలను పట్టించుకోకుండా, తన కొడుకు ప్రాణ స్నేహితుడు సంజయ్‌తో తన కోడలి కృష్ణకు వైభవంగా పెళ్లి జరిపించాడు. కోడలితో పాటు, మనవరాలు దీక్షిత తరలి పోతోంటే, తన తల్లితో వెళ్లిపోయినప్పుడు తాత భావోద్వేగంగా కన్నీళ్లు పెట్టుకున్నాడు. దీంతో నెటిజన్లు ప్రవీణ్,కుటుంబంపై ప్రశంసలు కురిపించారు. ఇలాంటి ప్రేమ, ఆప్యాయతలు కదా నేటి సమాజానికి కావాల్సింది అంటూ వ్యాఖ్యానించారు. కృష్ణను రెండో పెళ్లి చేసుకున్న సంజయ్ ప్రవీణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. సిద్ధరాజ్ తన చిన్ననాటి స్నేహితుడనీ, కృష్ణను కొంతకాలంగా తనకు తెలుసునని చెప్పారు. కృష్ణ, దీక్షితను కంటికి రెప్పలా చూసుకుంటానని సిద్ధరాజ్ కుటుంబానికి సంజయ్ హామీ ఇచ్చాడు. తన స్నేహితుడి కుమార్తె , కోడలికి కొత్త జీవితాన్ని ఇవ్వాలనుకున్నాను. దీని గురించి ప్రవీణ్ సింగ్‌తో మాట్లాడాను. ఆయన మా పెళ్లికి అంగీకరించారు అని చెప్పుకొచ్చాడు. అటు కృష్ణ కూడా అత్త మామలకు కన్నీటితో కృతజ్ఞతలు తెలిపింది.

## పాక్ పౌరులను తక్షణమే వెనక్కి పంపించండి



న్యూఢిల్లీ : పాకిస్థాన్ పౌరుల విషయంలో కేంద్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు శుక్రవారం ఫోన్ చేశారు. పాక్ పౌరుల్ని గుర్తించి తక్షణమే వెనక్కి పంపాలని ఆదేశించినట్లు సమాచారం. పహల్గం ఉగ్రదాడి తర్వాత పాకిస్థానీయుల వీసాలు కేంద్రం రద్దు చేసిన సంగతి తెలిసిందే. వారం లోపు దేశం విడిచిపోవాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా రాష్ట్రాలను కేంద్ర హోం శాఖ మరోమారు అప్రమత్తం చేసింది. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాకిస్థానీయులపై పోలీసులు నజర్ వేశారు. పాక్ పౌరులకు సంబంధించిన వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్‌లో 208 మంది పాకిస్తానీయులు నమోదు అయినట్లు తెలుస్తోంది. వీరిలో లాంగ్ టర్మ్ వీసా ఉన్నవాళు 156 మంది.. షార్ట్ టర్మ్ వీసా కలిగిన వారు 13 మంది ఉన్నట్లు తేలింది. వీళ్లను రెండు రోజుల్లో వెళ్లిపోవాలని పోలీసులు సూచించినట్లు సమాచారం.

**నల్లరిబ్బన్‌లతో నమాజ్‌కు..**

పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ.. మృతుల కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ మక్కా మసీదులో నల్ల రిబ్బన్లతో ముస్లింలు నమాజ్‌కు హాజరయ్యారు. మరోవైపు.. శాస్త్రిపురంలోని ఒక మసీదులో ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ నమాజ్ కోసం వచ్చిన వాళ్లకు నల్లటి రిబ్బన్ పంపిణీ చేశారు.

## కశ్మీర్ కొండల్లో ఉగ్రవాదులు


శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరన్ వ్యాలీలో జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది. లష్కర్?ఎ?తొయిబాతో సంబంధం ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించిన ఈ దాడిలో 26 మంది, అందులో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఉగ్రవాదులు కార్బైన్‌లు, అఓ?47 రైఫిళ్లతో పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటన తర్వాత, కేంద్ర ప్రభుత్వం భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛను మంజూరు చేసింది, ఉగ్రవాదులను అంతమొందించేందుకు తీవ్ర శోధన కార్యకలాపాలను ప్రారంభించింది. పహల్గాం దాడి తర్వాత, భారత సైన్యం, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్తంగా పూంఛ్, బారాముల్లా, పహల్గాం అడవుల్లో ఉగ్రవాదుల కోసం భారీ శోధనను ప్రారంభించాయి. హెలికాప్టర్‌లు, డ్రోన్‌లతో ప్రతి అంగుళాన్ని జల్లెడ పడుతున్నాయి. ఈ ఆపరేషన్‌లో అత్యాధునిక సాంకేతికత ఉపయోగించబడుతోంది, ఇందులో డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన నెత్రా డ్రోన్‌లు 240 డిగ్రీల కవరేజ్‌తో రియల్?టైమ్ డేటాను అందిస్తాయి. ఇజ్రాయెల్ నుంచి దిగుమతి చేసుకున్న ఇఒ/చి?2090 రాడార్ సిస్టమ్స్ 450 కిలోమీటర్ల పరిధిలో లక్ష్యాలను గుర్తిస్తాయి. ఇస్రో ఉపగ్రహాల నుంచి పొందిన రియల్?టైమ్ ఇమేజరీ ఉగ్రవాదుల స్థానాలను ఖచ్చితంగా గుర్తించడంలో సహాయపడుతోంది.

## ఇరు దేశాలు సంయమనం పాటించాలి




పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ని భారత్ సహా యావత్ ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోంది. ఐక్యరాజ్యసమితి కూడా ఈ దాడిని హేయమైనదిగా అభివర్ణించింది. జమ్ముకశ్మీర్‌లో ఆందోళనకర పరిస్థితిని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ నిశితంగా పరిశీలిస్తున్నారని ఐరాస అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ తెలిపారు. ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోందన్న ఆయన ప్రస్తుతం ఇరుదేశాలు సంయమనం పాటించాలని సూచించారు. 'జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోంది. పౌరులపై దాడి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. గుటెర్రస్ ఈ ఆందోళనకర పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారు. భారత్-పాకిస్థాన్ దేశాలు సంయమనం పాటించాలని కోరుతున్నాం. ఇరుదేశాల మధ్య ఏదైనా సమస్య ఉంటే శాంతియుత చర్చలతో వాటిని పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. ఉగ్రదాడికి ప్రతిగా సింధూ నదీ జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేయడంపై మీడియా ప్రశ్నించగా.. ఈ ఉద్రిక్తతల వేళ ఇరుదేశాలు సంయమనం పాటించి, పరిస్థితులు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాయని ఆశిస్తున్నామని చెప్పారు. గత మంగళవారం మధ్యాహ్నం పహల్గాంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరికొందరు ప్రాణాలతో తప్పించుకున్నారు.

## ఉగ్రదాడిపై ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా మద్దతిస్తాం : రాహుల్‌గాంధీ



భారతీయులంతా ఐక్యంగా ఉండటం చాలా అవసరమని, తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, ఈ దాడికి ప్రతిగా ప్రభుత్వం ఏ చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని ఆయన స్పష్టంచేశారు. ఇవాళ శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ.. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌తో, సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం ఉగ్రదాడి బాధితులను కలిసి మాట్లాడారు. సమాజాన్ని ముక్కలు చేయడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే ఉగ్రవాదుల పని అని రాహుల్‌గాంధీ అన్నారు. భారతీయులంతా ఐక్యంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం ఎంతో ముఖ్యమని చెప్పారు. కశ్మీర్‌తోపాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారిపై కొందరు దాడులు చేయడం అత్యంత బాధాకరమని, మనందరం ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తాను లెఫ్టినెంట్ గవర్నర్‌తో, ముఖ్యమంత్రితో భేటీ అయ్యానని, దాడి గురించి వారు వివరించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారిద్దరికీ తాను హామీ ఇచ్చానని తెలిపారు.

# 'పవన్.. మీరు సామాన్యులను, దళితులను పట్టించుకోరా?'

**తాడేపల్లి :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గం పిఠాపురంలో దళితులను వెలివేస్తే ఆయన అస్సలు పట్టించుకోలేదని, ఇక దళితురాలైన హెూంమంత్రి అనిత సైతం ఆ వైపే కన్నెత్తి చూడలేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. వీరయ్య చౌదరిని మద్యం గొడవల్లో చంపేస్తే హెంమంత్రి అక్కడకు పరిగెత్తారని, మీకు డబ్బున్న వారే కనిపిస్తారా? అంటూ పేర్ని నాని ప్రశ్నించారు. మీకు డబ్బున్నవారినే తప్పితే పేదలు, సామాన్యులు, దళితులను పట్టించుకోరా? అని నిలదీశారు. ఇంతకంటే దిగజారిన, దిక్కుమాలిన ప్రభుత్వం మరొకటి ఉంటుందా? అని పేర్ని నాని మండిపడ్డారు. ఈరోజు'(శుక్రవారం) తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడారు పేర్ని నాని.




**కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ.. బిజినెస్ తక్కువ**

ఏపీలో కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ, బిజినెస్ తక్కువ అంటూ ఎద్దేవా చేశారు పేర్ని నాని, గతంలో తమ ప్రభుత్వ హయాంలో అప్పులపై విషం ప్రచారం చేశారని, ఎల్లో మీడియా, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరి నానాయాగి చేశారన్నారు. పెద్దపెద్ద మేధావులకే చంద్రబాబు ఆర్థిక పాఠాలు నేర్పురారన్నట్లుగా జాకీలతో లేపారని, ఇప్పుడు చంద్రబాబు రూ. లక్షా 3 వేల కోట్లు అప్పు నేరుగా తెచ్చారన్నారు. 'రూ.44 వేల కోట్లను కార్పొరేషన్ ల ద్వారా తెచ్చారు. ఒక లక్షా 47 వేల కోట్లకు పైనే అప్పు చేశారు. జగన్ చేసిన అప్పులతో పోర్టులు, సచివాలయాలు, ఆర్బీకేలు, స్కూళ్ల అభివృద్ధి ఇలా అనేక రూపాల్లో కనిపిస్తున్నాయి. జగన్ ఖర్చు చేసిన ప్రతి రూపాయికి లెక్క ఉంది. కానీ చంద్రబాబు చేస్తున్న అప్పులు ఏం చేస్తున్నారో చెప్పటం లేదు. ఎన్నికలకు ముందు ఉత్తరకుమారుడిలా చంద్రబాబు మాటలు చెప్పారు. ఇప్పుడేమో సంక్షేమ పథకాలు ఎలా ఇవ్వాలో అర్థం కావటం లేదంటున్నారు. చంద్రబాబు మాటలకు పవన్ కళ్యాణ్ చిడతలు కొడుతున్నారు. తాజాగా లక్షా 91 వేల కోట్ల విలువైన గనులను తాకట్టు పెట్టేశారు.రూ.9 వేల కోట్ల అప్పుల కోసం తాకట్టు పెట్టారు. దీనిమీద ఎల్లోమీడియా ఎందుకు మాట్లాడటం లేదు?, ఆరు మాసాలకు చెందిన కిస్తీలను ముందుగానే బ్యాంకులో వేయాలనే నిబంధన పెట్టటం దుర్మార్గం.

**చంద్రబాబు అప్పులు చేయడమే పనిగా పెట్టుకున్నారు**

అప్పు ఇచ్చిన వారు రిజర్వ్ బ్యాంకులో ఉండే ప్రభుత్వ నిధులను నేరుగా తీసుకోవచ్చని కూడా నిబంధన పెట్టారు. ఇంతకంటే దుర్మార్గం ఇంకేమైనా ఉంటుందా? , ఇలాంటి వ్యవహారాలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. అసలు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎలా నిధులు డ్రా చేసుకునే అవకాశం కల్పిస్తారు? , ఇంతకంటే బరితెగింపు ఉంటుందా?, జగన్ కంటే ఎక్కువగా సంక్షేమం అందిస్తామనీ, అప్పు చేయకుండా సంపద సృష్టిస్తామని అప్పట్లో తెగ బిల్డప్పులు ఇచ్చారు. ఇప్పుడు ఒక్క పథకాన్ని కూడా అమలు చేయటం లేదు. రాష్ట్రం అంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు అమరావతి ఒక్కటేనా?, ఎన్నికలకు ముందు అద్దె ఆఫీసుల్లో ఉన్నవారు ఇప్పుడు ప్యాలెస్లు కడుతున్నారు. పవన్ కళ్యాణ్ ఎన్నికలకు ముందు కారుపైకి ఎక్కి ప్రయాణించారు. ఇప్పుడు జనానికి కనపడకుండా ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లలో తిరుగుతున్నారు. సొంత కుటుంబ సభ్యుల దగ్గరకు వెళ్లాలన్నా ప్రత్యేక విమానాలే. రాష్ట్ర ప్రజల సొమ్ముతో విలాసాలు చేస్తారా? , ఈ విమానాలు, హెలికాప్టర్లకు ఎవరి డబ్బు ఖర్చు పెడుతున్నారో ప్రజలకు చెప్పాలి. ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ఇవ్వకుండా ప్రత్యేక విమానాలకు ఖర్చు పెడతారా?' అని పేర్ని నాని ధ్వజమెత్తారు.

# జాతీయ ప్రాజెక్టుగా రాజధాని?

**విజయవాడ :** నవ్యాంధ్ర రాజధాని అమరావతిని.. ఇప్పటి వరకు ఊహిస్తున్న దానికి భిన్నంగా.. మరింత డెవలప్ చేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు ప్రయత్నాలుచేస్తోంది. దీనిలో భాగంగా.. రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలో ప్రధాన జాతీయ రహదారులతో రాజదానిని అనుసంధానించే ప్రక్రియకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఇది పూర్తయితే.. అమరావతి.. అందరిదీ అనే భావనను మరింత పెంచి.. దీనిని పొరుగు రాష్ట్రాలకు కూడా చేరువ చేయనున్నారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు పెట్టేవారిని ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తోంది. అంతర్జాతీయ విమానాశ్రయం అమరావతిలోనే ఉండేలా చర్యలు తీసుకుంటోంది. దీనికి సంబంధించి మరో 30-40 వేల ఎకరాల భూమిని సేకరించే దిశగా అడుగులు వేసింది. ఇది పూర్తయ్యేందుకు రెండేళ్ళ గరిష్ఠ సమయాన్ని నిర్దేశించుకుంది. ఇక, ఈ క్రమంలోనే రహదారుల విస్తరణకు కూడా.. కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిలో భాగంగా.. చెన్నై-కోల్‌కతా -హైదరాబాద్‌లతో రాజధానిని అనుసంధానించే జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. 2015-19 మధ్యే దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందించినా.. వివిధ కారణాలతో ముందుకు సాగలేదు. కానీ.. ఇప్పుడు దీనిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. తద్వారా.. రాజధానిని దేశవ్యాప్తంగా.. అన్ని ప్రాంతాలకు అనుసంధానించాలని నిర్ణయించింది. దీనిలో కీలకమైన మూడు రహదారులపై మాస్టర్ ప్లాన్‌రెడీ చేసుకుంది. ఎలివేటెడ్ కారిడార్-5, ఎలివేటెడ్ కారిడార్-13, నేషనల్ హైవే ? 13లను నిర్మించి..వాటి ద్వారా హైదరాబాద్, చెన్నై, కోలకత వంటి నగరాలకు అమరావతిని కలుపుతారు.. తద్వారా.. దేశవ్యాప్తంగా రహదారి కనెక్టివిటీ మెరుగుపడుతుంది. పలువురుపెట్టుబడి దారులు.. కూడా..ఈ మార్గాలపై ఇటీవల సీఎం చంద్రబాబుతో చర్చించారు.



దీంతో ఈ విషయంపై తాజాగా సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. అదేసమయంలో కేంద్రానికి కూడా సమాచారం పంపించి.. ఆయారహదారుల నిర్మాణంపై క్లారిటీతీసుకుంటారు. దీంతో అమరావతి రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా మరింత తీర్చిదిద్దాలని చంద్రబాబు భావిస్తున్నారు.

**పటేల్ తరహాలో**

అమరావతిలో 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతిలోని నీరుకొండపై 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. విగ్రహ బేస్‌లో ఎన్టీఆర్ జీవితం, కళాకృతులు, మినీ థియేటర్ తదితరాలు ఉండనున్నాయి. డీపీఆర్ తయారీకి కన్సల్‌టెంట్ కోసం టెండర్లు ఆహ్వానించారు. నందమూరి తారకరామారావు భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రెండు రోజుల కిందట మునిసిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి గుజరాత్ పర్యటనలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించి వచ్చారు. ప్రాథమిక అంచనాల మేరకు 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇందులో నీరుకొండ ఎత్తు 300 అడుగులు ఉంటుంది. దీని మీద 100 అడుగుల ఎత్తులో బేస్‌ను నిర్మిస్తారు. ఈ బేస్‌లోనే ఎన్టీఆర్ మెమోరియల్ హాల్, ఎన్టీఆర్ మ్యూజియం, ఎన్టీఆర్ జీవిత చరిత్ర తెలుసుకునేలా కళాఖండాలు, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్ ఉంటాయి. ఈ బేస్ పైన 200 అడుగుల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# క్రియాశీలక రాజకీయాల్లోకి భువనమ్మ..

**నెల్లూరు :** ప్రజా నాయకుడు.. లేదా నాయకురాలు.. కావడానికి జెండా పట్టుకునే తిరగాల్సిన అవసరం లేదని.. ఈ దేశంలో అనేక మంది నిరూపించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తూ.. ప్రజల మనసుల్లో చోటు దక్కించుకున్నవారు ఎందరో ఉన్నారు. అంత మాత్రాన వారు రాజకీయా ల్లో పాల్గొని పోటీ చేయాల్సిన అవసరం ఉండదు. ఇలాంటి వారిలో నర్మదాబచావో(నర్మదా నదిని రక్షించండి) పేరుతో ఉద్యమించిన మేధా పాట్కర్ వంటివారు ఉన్నారు.ఇప్పుడు అలానే అప్రకటిత ప్రజానేతగా.. సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వర నిలుస్తున్నారు. ఆమె.. ప్రజలకు చేరువ కావడం.. వారి సమస్యలు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. నారా వారి సొంత నియోజకవర్గం కుప్పంలో ఎక్కువగా పర్యటిస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగురోజుల పాటు అక్కడే ఉంటున్నారు. ఇక్కడ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారు. సాయం చేస్తున్నారు. అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నారు.అంతేకాదు.. ఒక్కకుప్పమే అయితే.. భువనేశ్వరి గురించి.. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. ఎన్టీఆర్ జిల్లా నుంచి ఖమ్మం వరకు కూడా.. ఆమె తన ప్రజా ప్రస్థానాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. కృష్ణాజి ల్లాలోని తన తండ్రి గ్రామం నిమ్మకూరులో పెద్ద ఎత్తున పాఠశాలను నిర్మిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులను ఎంపిక చేసి.. వారికి స్కాలర్ షిప్పులు అందిస్తున్నారు. ఎన్టీఆర్ ట్రస్టును మరింత బలోపే తం చేసి.. పేదలకు, సమాజంలో అణగారిన వర్గాలకు ఆసరా చూపిస్తున్నారు.ఇదంతా స్వచ్ఛంద సేవే కదా.. ప్రజానేత ఎలా అవుతారన్న ప్రశ్నలు సహజం. అయితే.. కేవలం స్వచ్ఛం ద సేవకు మాత్రమే భువనేశ్వరి పరిమితం కాలేదు. అవసరానికి తగిన విధంగా రాజకీయ అవతారం కూడా ఎత్తుతున్నారు. గత ఎన్నికల్లో ఊరూ వాడా ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా.. పీ4 పథకంపై ఆమె అంతర్గతంగా పారిశ్రామిక వేత్తలతో చర్చిస్తున్నారు. వీరిలో మహిళా పారిశ్రామికవేత్తలను ఒప్పించే పనిలో ఉన్నారు. తద్వారా.. చంద్రబాబు ఆశయాలకు దన్నుగా నిలిచే ప్రయత్నం చేస్తున్నారు. సో.. భువనేశ్వరి రాజకీయ నేత కాకపోవచ్చు.. కానీ, అప్రకటిత ప్రజానేతగా మాత్రం గుర్తింపు పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఇటీవల కుప్పం డిగ్రీ కాలేజీలో భువనేశ్వరి ముఖాముఖిలో పాల్గొన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. "వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడి పడి ఉంటుందన్నారు. "కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నారు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్ళాను. మన ధైర్యం మనకుండాలి" అని వెల్లడించారు.ముందు నందమూరి కుమార్తెను.. బాబు భార్య సెకండ్. ఒక మహిళగా నేనేమిటి అనేది నాకు తెలుసు. మనందరిలోనూ ఆ శక్తి ఉంది. ఫోకస్ పనిలోపెడితే ముందుకు వెళ్ళచ్చు. హౌస్ వైఫ్ ఉన్నప్పుడు హెరిటేజ్ చూసుకోమన్నారు. నాకే ఏమీ తెలియదు. ఎండీగా బాధ్యతలు ఇచ్చారు. అందరినీ ఒకటే అనుకున్నాను. జీవితాలు బాగుంటాయి. హార్డ్ వర్క్ మీద నమ్మకం పెట్టాలి. నాన్నకంటే గొప్పవాడివి కావాలి. చేయకపోతే నీ ఫ్యూచర్ ఆగుతుంది అని నా కుమారునికి చెప్పా. మీ భవిష్యత్తు నీ చేతిలో ఉంది. ఎవరూ రారు. బద్ధకం ఉంటే జీవితంలో ఎదగలేరు. మీరే ఫ్యూచర్ లీడర్స్, ఏ రంగంలోనైనా. డిసిప్లిన్ ముఖ్యం. నాకు డిసిప్లిన్ ఎక్కువ. స్ట్రిక్ట్ నెస్ లేకపోతే నేను ముందుకు వెళ్లలేను. ఉద్యోగాలకు, ఆర్గనైజేషన్ టీమ్ వర్క్ ఉండాలి. అందరూ మనమే అంటేనే భవిష్యత్తు. సంతోషంగా కార్యక్రమం చేపట్టాలి. జీవితంలో టీచర్స్‌ను మరచిపోవద్దు. రెస్పెక్ట్ ఇవ్వాలి వారికి. అందరిలో ఉంటాయి తప్పులు. ఒక వేలు చూపిస్తే 4 వేళ్ళు మనల్ని చూపిస్తాయి. ఇవన్నీ ఎదుర్కొన్నాను నేను. వ్యాపారం, ఉద్యోగం అన్నింటిలోనూ ఆడపిల్ల దేనిలోనూ తక్కువకాదు. నా జీవితంలో చూస్తున్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ మిమ్మల్ని మీ కుటుంబం నుంచి దూరం చేస్తుంది. కుటుంబానికి ఇంపార్టెన్స్ ఇవ్వండి. ఫోన్లు, సోషల్ మీడియా కుటుంబాలకు దూరం అవుతున్నారు" అని తెలిపారు.

## పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ ఆసుపత్రి నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే నియోజకవర్గంలో రూ.100 కోట్లతో అభివద్ధి పనులు చేపట్టినట్టు చెప్పారు. అనంతరం పిఠాపురం నియోజక వర్గంలో వ్యవసాయ యంత్ర పరికరాలు, మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడంతో పాటు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.

## ఉగ్రదాడులను నియంత్రించడంలో మోదీ ప్రభుత్వం విఫలం

-మొదటిపేజీ తరువాయి

సమావేశం శుక్రవారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో షర్మిల, కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ... అన్నివర్గాల వారికి సమాన న్యాయం చేయాలనేది కాంగ్రెస్ సిద్ధాంతని ఉద్ఘాటించారు. 50 శాతం రిజర్వేషన్ ఎత్తి వేసి.. అవసరమైన మేరకు అమలు చేయాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంగా తాము ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. ఉగ్రవాదుల దాడులను నియంత్రణ చేయడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణలు చేశారు. పర్యాటకులు చనిపోతుంటే.. అక్కడ ఉన్న భద్రత దళాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అసలు దాడులు జరుగుతాయనే నిఘావర్గాల సమాచారం ఉందా లేదా అని ప్రశ్నించారు. పక్క దేశం వాళ్లు వచ్చి దాడులు చేస్తే అడ్డుకోలేరా అని షర్మిల నిలదీశారు. మన దేశం మీద జరిగిన ఉగ్రవాద దాడే ఇదని షర్మిల చెప్పారు. మనమంతా కలిసి ఐక్యంగా ఎదుర్కొందామని అన్నారు. బీజేపీ మత రాజకీయాల కోసం ఉగ్రదాడి ఘటనను వాడుకుంటుందని.. ఇది చాలా బాధాకరమని చెప్పారు. అక్కడ ముస్లింలను కూడా చంపేశారని.. అది హిందువులపైన దాడిగా ఎలా చెబుతారని ప్రశ్నించారు. ఆ ప్రాంతం చాలా సురక్షితంగా ఉందని.. మోదీ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రచారం చేసుకున్నారని గుర్తుచేశారు. వారి మాటలు నమ్మి వెళ్లినందుకు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. మరి ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. న్యాయపథ్ ద్వారా ప్రజల్లోకి రాజ్యాంగం పరిరక్షణ అంశాలను తీసుకెళ్లే విధంగా కార్యాచరణ సిద్ధం చేశామని సీడబ్ల్యూసీ సభ్యులు కొప్పుల రాజు అన్నారు. సామాజిక న్యాయం విషయంలో మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు బీజేపీ అన్యాయం చేస్తోందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ 40 రోజుల పాటు రాజ్యాంగ పరిరక్షణ క్యాంపెయిన్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాదని.. సొంత రాజ్యాంగం అమలు చేస్తుందని విమర్శించారు. 1949లోనే అంబేద్కర్ స్వయంగా చెప్పారని.. రాజ్యాంగ నిర్మాణంలో కాంగ్రెస్ నేతలు సహకరించారని గుర్తుచేశారు. ఇప్పుడు బీజేపీ అసత్యాలు ప్రచారం చేస్తోందని.. వాటినే తాము ప్రజల్లోకి తీసుకెళ్తామని కొప్పుల రాజు వెల్లడించారు.

## ఉగ్రవాదంపై పోరులో కేంద్రానికి అండగా ఉంటాం

-మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం మియావాకి విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పనులు పున:ప్రారంభించే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధానమంత్రి అంగీకారం తెలిపారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిని, ఆర్ఐఎన్ఎల్ గురించి ప్రధానికి సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలిపినందుకు ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీపీసీ, ఆర్సెలర్ మిటల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు మద్దతు, అలాగే బీపీసీఎల్ రిఫైనరీ మంజూరు విషయంలోనూ ప్రధానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆరామ్‌కో భాగస్వామ్యాన్ని ఖరారు చేయడంతో అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈసారి రాష్ట్ర పర్యటనలో శ్రీశైలం కూడా సందర్శించాలని నరేంద్రమోదీని చంద్రబాబు కోరారు.

## వంశీ ఇంకెన్నాళ్లు...

**విజయవాడ :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టయి దాదాపు డెబ్బయి రోజులు అవుతుంది. అయినా ఆయన ఇంకా జైలులోనే మగ్గుతున్నారు. కేసుల మీద కేసులు ఆయనపై వరస పెట్టి పెడుతున్నారు. అందుకోసమే బెజవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వల్లభనేని వంశీని టీడీపీ కార్యాలయంలో ఉన్న సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో వల్లభనేని వంశీని ఈ ఏడాది ఫిబ్రవరి 13న అరెస్ట్ చేశారు. అంటే నేటికి వల్లభనేని వంశీ అరెస్టయి దాదాపు డెబ్బయి రోజులవుతుంది. కొన్ని కేసుల్లో బెయిల్ వస్తున్నా మరికొన్ని కేసుల్లో మాత్రం బెయిల్ లభించడం లేదు. అందుకే ఆయన విజయవాడ జిల్లా జైలులోనే మగ్గిపోతున్నారు.. గన్నవరం పోలీస్ స్టేషన్ లో నమోదైన రెండు కేసుల్లో పీటీ వారెంట్లు జారీ అయ్యాయి. వారెంట్లపై నేడు విచారణ చేపట్టనున్న న్యాయస్థానం నిర్ణయాన్ని వెలువరించనుంది. కేవలం సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులతో పాటు గన్నవరం నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్స్ అక్రమ తవ్వకాలపై కూడా కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులోనూ వల్లభనేని వంశీ నిందితుడిగా ఉన్నారు. వీటికి తోడు భూ కబ్జాల ఆరోపణలపై కూడా వంశీపై అనేక కేసులు నమోదు కావడంతో ఒక దాంట్లో బెయిల్ వస్తే మరొక కేసు మెడకు చుట్టుకుంటుంది. ఫిబ్రవరి 13న... వైసీపీ అధికారంలో ఉండగా వల్లభనేని వంశీ వ్యవహరించిన తీరుపై ఆగ్రహంగా ఉన్న కూటమి ప్రభుత్వం వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తుందని ముందే తెలిసినప్పటికీ ఇలా వరస కేసులు వచ్చిపడతాయని ఊహించలేదు. సోషల్ మీడియాలో టీడీపీ క్యాడర్ ప్రభుత్వాన్ని నిలదీస్తుండటంతో ఇక ఫిబ్రవరి 13న పకడ్బందీగా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. వల్లభనేని వంశీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గన్నవరం నియోజకవర్గాన్ని వదిలేసి హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అక్కడే మకాం వేశారు. అయితే పోలీసులు మాత్రం అన్నికోణాల్లో ఆలోచించి వరస కేసులు నమోదవుతుండటంతో ఇప్పట్లో వల్లభనేని వంశీ బయటకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. తాను వేసిన సింగిల్ బ్యారక్ కాదని, అందరిలోనూ కలిపి ఉంచాలని, బయట నుంచి ఆహారాన్ని తెప్పించుకునేందుకు అవకాశం ఇవ్వాలని వల్లభనేని వంశీ గతంలో న్యాయస్థానాన్నిఆశ్రయించారు. అదే సమయంలో మిగిలిన ఖైదీలతో పాటు తనను ఉంచాలని కూడా కోరారు. తనకు ప్రాణభయం ఉందని కూడా వల్లభనేని వంశీ చెప్పారు. అయితే వరసగా కేసులు నమోదవుతుండటం, ఒక కేసులో బెయిల్ వచ్చినా మరొక కేసులో అరెస్ట్ చేయడానికి పోలీసులు అన్నీ సిద్ధం చేస్తున్నారు. అందుకే వల్లభనేని వంశీ ఇప్పట్లో బయటకు వచ్చేందుకు ఛాన్స్ లేదు. ఇంకా బెజవాడలోని మండుటెండలకు మరికొద్ది కాలం జైలులోనే ఉండి పోవాల్సి పరిస్థితులు ఉన్నాయంటున్నారు.

కేడర్ లోనూ నిరుత్సాహం

గత ఏడాది జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఘోరంగా పరాజయం పాలైన వైసీపీని చాలా మంది వదిలేశారు. కీలక రెడ్డి నాయకుల నుంచి అనేక మంది బీసీల వరకు.. కూడా పార్టీకి దూరమయ్యారు. ఈ క్రమంలో ఇప్పుడు కీలకమైన కార్యకర్తల వంతు వచ్చింది. ఏ పార్టీకైనా.. నాయకులతోపాటు.. కార్యకర్తలు చాలా కీలకం. నాయకులు జంప్ చేస్తారు..కానీ.. కార్యకర్తలు మాత్రం ఎంతో కొంత అంకిత భావంతో పార్టీలను అంటిపెట్టుకుని ఉంటారు. ఎన్నికల సమయంలోనూ..వారే కీలకం.ఈ విషయాన్ని గుర్తించే.. దాదాపు అన్ని పార్టీలూ..కార్యకర్తలే తమకు బలమని.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తామని చెబుతాయి. కార్యకర్తల సెంట్రిక్‌గా అనేక కార్యక్రమాలు కూడా చేపడతాయి. అయితే.. వైసీపీ విషయానికి వస్తే.. కార్యకర్తలనను పక్కన పెట్టిన విషయం తెలిసిందే. గత వైసీపీ హయాంలో వలంటీర్లే సర్వస్వంగా అప్పట్లో సీఎం జగన్ వ్యవహరించారు. ఇది పార్టీకి మేలు చేయకపోగా.. ఓడించేసింది. తద్వారా.. పార్టీ నామరూపాలు లేకుండా పోయిందన్న చర్చ ఉంది.ఇంత పరాభవం తర్వాత.. ఒకటి రెండు సార్లు.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తున్నానని జగన్ చెప్పుకొచ్చా రు. కానీ.. నెలలు గడిచిపోతున్నా.. ఆయన కార్యకర్తల విషయంలో ఎలాంటి నిర్ణయాలూ తీసుకోవడం లేదు. గుర్తింపు అంతకన్నా లేదు. పైగా.. టీడీపీ సహా కూటమి నాయకులు.. కార్యకర్తలపై పోరాటాలు చేయాలని పిలుపునిస్తున్నారు. ఇదే జరిగితే.. జైలుకు వెళ్తోంది.. కార్యకర్తలు, నాయకులే. కనీసం వారిని పరామర్శించడంలోనూ.. న్యాయపరంగా రక్షణ కల్పించడంలోనూ..వైసీపీ అధినేత విఫలమవుతున్నారు.ఆయా విషయాలను గమనిస్తున్న వైసీపీ కార్యకర్తలు.. ఇప్పుడు ప్లేట్ మార్చేస్తున్నారు. టీడీపీ కానీ.. జనసేన కానీ..కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని వారు గుర్తించారు. సీఎం చంద్రబాబు సైతం..తన ప్రొటోకాల్ ను పక్కన పెట్టి మరీ.. కార్యకర్తలు, నాయకుల ఇళ్లకు వెళ్లి కష్టాల్లో ఉంటున్నవారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు. భరోసా కల్పిస్తున్నారు.

## సంపాదకీయం

# అమెరికా కౌలు రైతుల దీనగాథలు

భారత దేశంలోను, అమెరికాలోను కౌలు రైతుల చట్టాలు, సమస్యలు, భూకామందుల దోపిడీ దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. అమెరికాలోని వ్యవసాయ కుటుంబాల మొత్తం జనాభా 2 శాతం మాత్రం ఉంటే, భారత దేశంలో 68% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ, పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్న వ్యవసాయ వ్యత్యాసం ఇదే. ఉద్యమాలు లేదా వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యల ఫలితంగా పాలక ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, కౌలుదారీ చట్టాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు కౌలుదారీ చట్టాలు చేశాయి. 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1956లో చేసిన ఆంధ్రా కౌలుదారీ చట్టం, 2011లో అధీకృత కౌలుదారీ చట్టం, 2019లో వైసిపి ప్రభుత్వం తెచ్చిన పంట సాగుదార్ల రక్షణ చట్టం మొదలైనవి రైతాంగ ఉద్యమాల ఫలితంగా వచ్చినవే. ఈ అన్ని చట్టాలలోనూ కౌలు ఒప్పందం ఉండాలని, సంస్థాగత రుణాలు, పంట నష్టపరిహారాలు పొందటానికి భూయజమాని అనుమతి ఉండాలని పేర్కొన్నాయి. ఆ విధంగా కౌలుదారీ చట్టాలు అలంకారప్రాయంగా మారాయి. అమెరికాలోనూ కౌలు చట్టాలు ఈ విధంగానే ఉన్నాయి. అమెరికా వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 2017లో 90 కోట్ల ఎకరాల సాగు భూమి ఉంటే, 2024 నాటికి 87 కోట్ల, 60 లక్షలకు తగ్గిందని, తగ్గుదల 3 శాతమని ఎకనమిక్స్ రీసెర్చ్ సర్వీసు ద్వారా తెలియచేయబడింది. 2017 వ్యవసాయ కమతాలు 20 లక్షల 40 వేలు ఉండగా, 2022 నాటికి 20 లక్షల 3 వేలకు తగ్గాయి. 2000 సంవత్సరంలో అమెరికాలో సగటు కమతం భూమి 442 ఎకరాలు కాగా, 2022 నాటికి 441 ఎకరాలకు పెరిగింది. అమెరికాలో 50 ఎకరాల కన్నా తక్కువ భూమి కలిగిన చిన్నకమతాలు 6 లక్షల, 71 వేలు ఉన్నాయి. ఈ కమతాలు సంఖ్య తగ్గటం, మధ్యస్థ భూకమతాలు కూడా తగ్గటం వలన 2 వేల ఎకరాల కన్నా ఎక్కువ భూ విస్తీర్ణం కలిగిన కమతాలు పెరిగి సగటు కమతం భూ విస్తీర్ణం పెరిగింది. సంవత్సరానికి 3 లక్షల 50 వేల డాలర్ల కన్నా తక్కువ ఆదాయం వచ్చిన కమతాలను చిన్న కమతాలు అంటారు. ఇవి మొత్తం కమతాల్లో 86% గా (10 లక్షల 72 వేలు) ఉన్నాయి. సంవత్సరానికి 10 లక్షల డాలర్ల కన్నా ఎక్కువ ఆదాయం పొందే వాటిని పెద్ద కమతాలు అంటారు. మొత్తం కమతాల్లో ఇవి 4%గా ఉన్నాయి. వీటి మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో 48 శాతంగా ఉంది. అమెరికాలో వ్యవసాయ భూమి ఎక్కువ భాగం (సుమారు 60 లేక 70%) వ్యక్తిగత లేదా కుటుంబ కమతాలుగా ఉంది. 2014 లో ఒక సర్వే ప్రకారం 96% కమతాలు కుటుంబ యాజమాన్యంలో ఉన్నాయి. ఇవి 52 కోట్ల, 80 లక్షల ఎకరాలు కలిగి ఉన్నాయి.ల అమెరికాలో కౌలు సేద్యం కీలక పాత్ర పోషిస్తున్నది. మొత్తం రైతుల్లో 28% అంటే 5 లక్షల, 70 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. సేద్యంలో, ఉత్పత్తిలో కౌలు రైతులు ముఖ్య భూమిక వహిస్తున్నారు. మొత్తం వ్యవసాయ భూమిలో 40 శాతం (35 కోట్ల, 30 లక్షల ఎకరాలు) కౌలు రైతులు సేద్యం చేస్తున్నారు. ఇందులో 80 శాతం ఎటువంటి వ్యవసాయం చేయని భూకామందుల భూములే ఉన్నాయి. భారత దేశంలో లాగానే అమెరికాలో కూడా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, పంట రుణాలు కౌలు రైతులకు అందటం లేదు. కౌలు ఒప్పందం కూడా సంవత్సరం లేదా అంతకన్నా తక్కువగా ఉంది. చాలా కౌలు ఒప్పందాలు ముఖ్యంగా చిన్న రైతులు చేసుకునే ఒప్పందాలు భారత దేశంలో లాగానే నోటి మాటపై ఆధారపడి ఉంటాయి. అందువల్ల చట్టపరమైన కౌలు గుర్తింపు ఉండదు. అమెరికా వ్యవసాయ శాఖ కార్యక్రమాల్లో (సబ్సిడీలు, రుణాలు) దరఖాస్తు చేసుకునేందుకు కౌలు రైతులు ఫార్మర్ ఆపరేటింగ్ ప్లాన్ సమర్పించాలి. ఇందుకు కౌలు ఒప్పందం లేదా భూమి యజమాని నుండి లిఖితపూర్వక అనుమతి అవసరం. ఫలితంగా చాలా మంది కౌలురైతులు సబ్సిడీలు, రుణాలు పొందలేకపోతున్నారు. 2022లో అమెరికా ప్రభుత్వం రైతులకు 15.6 బిలియన్ డాలర్ల సబ్సిడీలను ప్రకటించింది. 1995 నుండి 2021 వరకు 478 బిలియన్ డాలర్ల సబ్సిడీలు పంపిణీ చేయబడ్డాయి. ఇడబ్లుజి (ఎన్విరాన్‌మెంట్ వర్కింగ్ (గ్రూపు) నివేదిక ప్రకారం అందులో పైస్థాయిలో ఉన్న (పెద్ద, ధనిక కమతాలు) భూ యజమానులే 79% (సుమారు 377 బిలియన్ డాలర్లు) సబ్సిడీల రూపంలో పొందారు. అతి చిన్న కమతాలు కలిగిన 80% రైతులు కేవలం 9% సబ్సిడీలు మాత్రమే అందాయి. కౌలు రైతులు సబ్సిడీలకు అర్హులైనా చాలా సందర్భాల్లో భూయజమానులే వాటిని పొందారు. సబ్సిడీలు పొందటానికి రైతు సంవత్సర ఆదాయం 9 లక్షల డాలర్ల కన్నా తక్కువ ఉండాలి. ఈ నిబంధన ప్రకారం చిన్న రైతులకే ఎక్కువగా సబ్సిడీలు అందాలి. లిఖితపూర్వక కౌలు ఒప్పందం లేకపోవటం, భూయజమాని అనుమతి పత్రం లేకపోవటంతో కౌలు రైతులు సబ్సిడీలకు దూరంగా ఉన్నారు. అమెరికాలో నేడు కౌలు రైతులు సంక్షోభంలో ఉన్నారు. కౌలు రైతులకు సొంత భూమి లేకపోవటం, భూమిని అధిక రేటుకు కౌలుకు తీసుకోవటం, పంట ఖర్చులు పెరగటం, పండించిన పంటలకు తగిన ధరలు లభించకపోవటం, వాతావరణ మార్పులు కౌలు సేద్యం పై ప్రతికూల ప్రభావం చూపటం, సబ్సిడీలు, రుణాలు అందకపోవటం, దేశంలో ఆర్థిక మాంద్యం ఎర్పడినప్పుడు కౌలు రైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపటం కౌలు సేద్య సంక్షోభానికి కారణంగా ఉంది. ఫలితంగా రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. అమెరికాలోని సెంట్రల్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రీవెన్సన్ (సిడిసి) ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం వ్యవసాయం, అటవీ, మత్స్యరంగాల్లో పని చేసే వారిలో ఆత్మహత్యల రేటు ప్రతి లక్ష మందిలో 36 గా ఉంది. ఇది సాధారణ జనాభా మరణాల రేటు (లక్షకు 14.4) కన్నా చాలా ఎక్కువగా ఉంది. 2020లో యూనివర్శిటీ ఆఫ్ ఐవోవా అధ్యయనం ప్రకారం రైతులలో వ్యవసాయ సంబంధిత వృత్తుల్లో ఉన్న వారిలో ఆత్మహత్యల రేటు ప్రతి లక్షకు 43.7గా ఉంది. కౌలు సేద్యపు సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, కౌలురైతుల ఆందోళన నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం కొత్త వ్యవసాయ చట్టాన్ని తయారు చేస్తున్నది. ఈ చట్టం ద్వారా కౌలు రైతులు, భూకామందులతో చేసుకునే ఒప్పందాల్లో సబ్సిడీలు, బీమా ప్రయోజనాలు పొందే హక్కును చేకూర్చేలా చేసే మార్గదర్శకాలు, ప్రభుత్వ చేసే సహాయాన్ని యజమానులు అడ్డుకోకుండా చేస్తుందని, నేరుగా కౌలురైతులు సహాయం పొందే అవకాశం కల్పిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇది ఎంతవరకు అమలు జరుగుతుంది అన్నదాని కోసం అమెరికా కౌలురైతులు ఎదురు చూడాల్సిందే. ఎందుకంటే అమెరికా ప్రభుత్వం పెద్ద భూఎస్టేట్ దారుల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కాపాడేది కావటమే. అందుకు భిన్నంగా వ్యవసాయ చట్టం ఉండదు. భూమిలేని కౌలురైతులకు అవసరం మేరకు భూపంపిణీ చేయాలి. సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, రుణాలు కౌలు రైతులకే ఎక్కువ అందాలి. పంటలకు తగిన ధరలు లభించాలి. లిఖితపూర్వక కౌలు ఒప్పందం జరగాలి. పెద్ద భూక్షేత్రాలపై భూపరిమితి విధించి మిగులు భూములు భూమిలేని కౌలురైతులకు పంపిణీ చేయాలి. ఇవి అమలు జరిగితేనే అమెరికాలో కౌలు రైతుల సమస్యలు పరిష్కరించబడతాయి. కౌలు సేద్యపు సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, కౌలురైతుల ఆందోళన నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం కొత్త వ్యవసాయ చట్టాన్ని తయారు చేస్తున్నది. ఈ చట్టం ద్వారా కౌలు రైతులు, భూకామందులతో చేసుకునే ఒప్పందాల్లో సబ్సిడీ లు, బీమా ప్రయోజనాలు పొందే హక్కును చేకూ ర్చేలా చేసే మార్గదర్శకాలు, ప్రభుత్వ చేసే సహా యాన్ని యజమానులు అడ్డుకోకుండా చేస్తుందని, నేరుగా కౌలురైతులు సహాయం పొందే అవకాశం కల్పిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబు తున్నారు. ఇది ఎంతవరకు అమలు జరుగుతుంది అన్నదాని కోసం అమెరికా కౌలురైతులు ఎదురు చూడాల్సిందే. ఎందుకంటే అమెరికా ప్రభుత్వం పెద్ద భూఎస్టేట్ దారుల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కాపాడేది కావటమే.

# అసమాన శిల్పి గణపతి స్థపతి


ఆధునిక కాలంలో పలు దేవాలయాలు, అపురూప నిర్మాణాలు చూసినపుడు శిల్ప కళకు ప్రతిరూపం అయిన గణపతి స్థపతి వెంటనే స్ఫురణకు రాక మానరు. ఉలి చప్పుళ్ల మధ్య ప్రపంచంలో కళ్లు తెరిచి, ఉలి చప్పుళ్లకే జీవితాన్ని అంకితం చేసి, ఉలి చప్పుళ్ల మధ్యే కళ్లుమూసిన వందలాది దేవుళ్లకు వేలాది ఆలయాలను నిర్మించిన, శిల్పీకరించిన గణపతి స్థపతి అసమాన శిల్పి. దేశం గర్వించదగ్గ శిల్పకళా నిపుణులు. హుస్సేన్ సాగర్‌లోని జిబ్రాల్టర్ రాక్‌పై బుద్ధ విగ్రహం, హైదరాబాద్‌లో బిర్లా మందిర్, చోళ, విజయనగర శిల్పకళారీతుల కలయికతో మహానంది ఆలయ గోపురాలు, పిట్స్‌బర్గ్‌లోని బాలాజీ దేవాలయం, కంచి సమీప 100 స్తంభాలతో నిర్మించిన మణి మంటపం, బద్రీనాథ్ దేవాలయ మహామండపం, తిరుమలలో వసంతరాయ మంటపం, ఇలా ఒక్కొక్క నిర్మాణంలో గణపతి స్థపతి శిల్పకళా చాతుర్యానికి సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. గణపతి స్థపతి (26 ఏప్రిల్ 1931 – 7 ఏప్రిల్ 2017) ప్రముఖ స్థపతి, వాస్తు శిల్పి. పూర్తిపేరు సత్తయ్య ముత్తయ్య గణపతి. శ్రీశైలం దేవస్థాన పునరుద్ధరణ, భద్రాచలం రామాలయ మహామండప గోపురాల నిర్మాణంతో గణపతి స్థపతి పేరు తెర మీదకు వచ్చింది. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ చేత బంగారు గొలుసు, 60 తులాల డాలర్‌ను బహూకరించప బడి, సత్కరింప బడిన గొప్పతనం ఆయనది. తిరుమలలో వసంతరాయ మంటపాన్ని పునర్నిర్మించి, ఆస్థాన స్థపతి పదవిని దక్కించుకొన్న ప్రతిభ ఆయనది. నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కోరిక మేరకు హైదరాబాద్‌లో హుస్సేన్ సాగర్‌లోని జిబ్రాల్టర్ రాక్‌పై 58 అడుగుల ఎత్తు, 350 టన్నుల బుద్ధుని విగ్రహాన్ని ప్రతిష్ఠింప చేసిన ఘనత ఆయనది. 1931, ఏప్రిల్ 26న ముత్తు స్థపతి, గౌరీ అమ్మన్ లకు సంతానంగా జన్మించిన గణపతి, ఆరేళ్ల చిరుత ప్రాయంలోనే ఉలిని చేతబట్టి అలవోకగా చెక్కడం అభ్యాసం చేశారు. సాంప్రదాయ ఆలయ, వాస్తు, శిల్ప శాస్త్రాలను, కుటుంబ పెద్దల దగ్గర 17 సంవత్సరాల పాటు శిక్షణ పొందారు. శిల్పాలు చెక్కడం లోనూ, ఆలయాలను నిర్మించటం లోనూ కొత్త ఒరవడిని సృష్టించి, ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తున్న గణపతి తమిళనాడు వదిలి, తెలుగునాట కాలు మోపారు. శ్రీశైలం దేవస్థాన పునరుద్ధరణ, భద్రాచలం రామాలయ మహామండప గోపురాల నిర్మాణంతో పేరు తెచ్చుకొన్న గణపతి స్థపతి నైపుణ్యం గురించి, విన్న నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ, బద్రీనాథ్ దేవాలయ మహామండప పని అప్పగించారు. మండప భాగాలను హైదరాబాద్‌లో తీర్చిదిద్ది,



బద్రీనాథ్‌కు తరలించి నిర్మించిన తీరుకు అచ్చెరువొందిన ఆమె, ఒక బంగారు గొలుసు, 60 తులాల డాలర్‌ను బహూకరించి సత్కరించారు. తిరుమల తిరుపతి దేవస్థానాల పిలుపునందుకొని, తిరుమలలో వసంతరాయ మంటపాన్ని పునర్నిర్మించి, ఆస్థాన స్థపతి పదవిని దక్కించుకొన్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖలో స్థపతిగా చేరిన గణపతి స్థపతి, ఉమ్మడి రాష్ట్రంలో వందల, వేల ఆలయాలను నిర్మించి, ప్రధాన స్థపతిగా ఎదిగారు. తరతరాల ప్రాచీన వాస్తుశిల్ప సంప్రదాయం, నిరంతరం కొనసాగాలన్న తపనతో, తన ఆధ్వర్యంలో దేవాదాయ శాఖలో ఒక శిల్ప కళాశాలను స్థాపించి, కొన్ని వందల మంది శిల్పుల్ని తయారుచేసి, కొరతను తీర్చారు. రాష్ట్ర వ్యాప్తంగా, శిథిలాలయాలను పదిలం చేస్తూ, లేనిచోట కొత్త వాటిని కడుతూ తలమునకలై ఉన్న గణపతి స్థపతికి శ్రీశైలం జలాశయ నీటి ముంపు దేవాలయాల తరలింపు ఒక సవాలుగా మారింది. కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాల్లోని 102 గ్రామాల్లో ముంపునకు గురైన దాదాపు 108 దేవాలయాలను ఊడదీసి ఎగువన1978%-%89 మధ్య చారిత్రక కార్యక్రమం చేపట్టి, పునర్నిర్మించిన ఘనతను దక్కించుకొన్నారు. వాస్తు, శిల్ప విద్యను అందుబాటు లోకి తేవడానికి పూనుకుని, తమిళ, సంస్కృత భాషల్లోనున్న వాస్తు, శిల్ప, ఆగమ శాస్త్రాలను తెలుగులోకి అనువదించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పెదపాటి నాగేశ్వరరావు సహకారంతో రూపధ్యాన రత్నావళి, కాశ్యప శిల్ప శాస్త్రాలను వెలువరించారు. నిరంతర అధ్యయనంతో పాటు, పరిశోధనలపై దృష్టి సారించిన గణపతి స్థపతి, తెలుగు విశ్వవిద్యాలయం, సచివాలయం భవనాల్లో ఆధునికతకు, సాంప్రదాయ వాస్తును జోడించి, కొత్త ఒరవడిని సృష్టించారు. ఒకసారి అమెరికా వెళ్లిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు, న్యూయార్క్‌లో గణపతి స్థపతి తారస పడిన సందర్భంలో, లిబర్టీ స్టాట్యూ లాంటి పెద్ద విగ్రహాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పే ప్రయత్నం చేయాలి అన్న ఎన్టీఆర్ కోరికను సాకారం చేసి, హుస్సేన్ సాగర్‌లోని జిబ్రాల్టర్ రాక్‌పై 58 అడుగుల ఎత్తు, 350 టన్నుల బుద్ధుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆ విగ్రహం కోసం యాదగిరి గుట్టకు సమీపంలోని రాయగిరి నుంచి 100 అడుగుల రాయిని, 100 చక్రాల వాహనంపై హైదరాబాద్‌కు తరలించి, గణపతి స్థపతి ప్రపంచ ఖ్యాతిని సంపాదించారు. హైదరాబాద్‌లో బిర్లా మందిర్ రూప శిల్పి ఆయనే. సింహాచలం, కాళేశ్వరం, వేములవాడ లాంటి అనేక ప్రాంతాల్లో పలు ఆలయాలకు కొత్త సొగసులు అద్దారు. శ్రీశైలం, మహానంది ఆలయ గోపురాలను చోళ, విజయనగర శిల్పకళారీతుల కలయికతో నిర్మింప చేశారు. విదేశాల్లో సైతం ఆలయాలను నిర్మించి, తెలుగు శిల్పుల కీర్తిని దశదిశలా విస్తరింప చేయటలో భాగంగా, పిట్స్‌బర్గ్‌లోని బాలాజీ దేవాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయం అమెరికా తిరుపతిగా ప్రసిద్ధి చెంది, రోజూ వేల మంది భక్తులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. గణపతి స్థపతి శిల్పకళా చాతుర్యాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం, 1990లో అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ ద్వారా గౌరవించింది. ఆయన ప్రతిభకు గుర్తింపుగా, శిల్పకళానిధి, కళైమామణి, శిల్పకళా రత్న వంటి బిరుదులెన్నో వరించాయి. వందలాది దేవుళ్లకు వేలాది ఆలయాలను నిర్మించిన గణపతి స్థపతి కంచి కామకోటి పీఠ పరంపరలోని 68వ పీఠాపతులైన శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర సరస్వతి స్వామికి పరమ భక్తులు. శంకరాచార్య ఆకాంక్ష మేరకు, కంచి సమీపంలో నున్న ఒరుక్కై గ్రామంలో తన అద్భుత శిల్పకల్పనా చాతుర్యంతో మలచిన 100 స్తంభాలతో నిర్మించిన మణి మంటప నిర్మాణం, తన చిరకాల వాంఛగా తరచూ పేర్కొనేవారు గణపతి స్థపతి. శంకరాచార్య ప్రమాచార్య శుభాశీస్సులతో అక్కడే శంకర శిల్పశాలను స్థాపించి, వాస్తు, శిల్ప, ఆగమ శాస్త్రాల్లో విద్యార్థులకు శిక్షణనిస్తూ గణపతి స్థపతి, ఏప్రిల్ 7న, ఈ పార్థివ దేహాన్ని వదిలి వెళ్లారు. ఆ మహాశిల్పి ఈ నేలను వదిలినా, ఆయన సృష్టించిన అపురూప, అపూర్వ శిల్పాలు, నిర్మించిన ఆలయాలు, ఆయన శిల్పకళా ప్రతిబింబాలై కళ్లముందు సజీవంగా కదలాడుతూనే ఉన్నాయి.

# అసమాన గణిత శాస్త్రజ్ఞుడు

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు సాధించిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్. గత సహస్రాబ్దిలో ప్రపంచానికి అత్యుత్తమ గణితశాస్త్ర సిద్ధాంతాలను, సూత్రాలను అందించిన అత్యుత్తమ అ'గణిత' మేధావి శ్రీనివాస రామానుజన్ భారతీయుడు కావడం మనందరికీ గర్వకారణం. అపారమైన మేధస్సుతో భారత దేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ (డిసెంబర్ 22, 1887ఏప్రిల్ 26, 1920) 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు. ఆయనకు పది సంవత్సరాల వయసులోనే గణిత శాస్త్రంతో అనుబంధం ఏర్పడింది. పదమూడేళ్లకే ఎస్ఎల్ లోనీ త్రికోణమితిపై రాసిన పుస్తకాన్ని ఔపోసన పట్టడమే కాదు తను సొంతంగా సిద్ధాంతాలు కూడా ప్రారంభించారు. కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో చేరిన రామానుజన్ గణితం మీదే శ్రద్ధ చూపి మిగిలిన సబ్జెక్టులపై దృష్టి పెట్టక పోవడంతో ఎఫ్.ఎ. పరీక్ష తప్పారు. ఆ తరువాత మద్రాస్‌లోని పచ్చయ్యప్ప కాలేజీలో చేరారు. అక్కడ ప్రతిభను గమనించిన ప్రొఫెసర్ సింగారవేలు ముదలియార్, రామానుజన్‌తో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలను చర్చించి సాధిస్తుండేవారు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ వంటి విషయాలపై రామానుజన్ విశేష పరిశోధనలు చేశారు. 1729 సంఖ్యను రామానుజన్ సంఖ్యగా పిలుస్తారు. తీవ్రమైన అనారోగ్యంతో హాస్పిటల్లో ఉన్నప్పుడు కూడా హార్డీతో 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను తెలియజెప్పి ఆయన్ను ఆశ్చర్య చకితుణ్ణి చేశారు. రామానుజన్ అనారోగ్యంతో హాస్పిటల్లో వున్నపుడు, హార్డీ ఆయనను పలుకరించటానికి వెళ్లి మాటల మధ్యలో తాను వచ్చిన కారు నంబరు 1729, దాని ప్రత్యేకత ఏమైనా ఉన్నదా ? అని అడిగారు. అందుకు రామానుజన్ తడుము కోకుండా ఆ సంఖ్య ఎంతో చక్కని సంఖ్య అని, ఎందుకంటే రెండు విధాలుగా రెండు ఘనముల మొత్తముగా వ్రాయబడే సంఖ్యా సమితిలో అతి చిన్నసంఖ్య అని తెల్పారు. (1729 = 1గీ3 ం 12గీ3 = 9గీ3 ం 10గీ3 ). ఈ సంఘటన గణితంపై ఆయనుకున్న అవ్యాజమైన అనురాగానికి, అంకిత భావానికి నిదర్శనం. మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను అలవోకగా ఎలాంటి పుస్తకాల సాయం లేకుండా సాధించి, ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్. రామానుజన్ ఆ కాలంలో సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజ సిద్ధమైన గణిత మేధావులతో పోల్చదగిన వారు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం.. 15ఏళ్ళకే రామానుజన్‌లోని తెలివితేటలను ప్రపంచానికి చాటడానికి దోహదం చేసిన గ్రంథం జార్జ్ స్కూచ్‌సిడ్జ్‌కార్ రాసిన 'సినాప్సిస్'. అందులో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ వంటి విషయాల మీద



దాదాపు 6165 సిద్ధాంతాలున్నాయి. వీటి నిరూపణలు చాలా కష్టంగా ఉండేవి. పెద్దపెద్ద ప్రొఫెసర్‌లు సైతం అర్థం చేసుకోలేకపోయిన ఈ సిద్ధాంతాలను, సూత్రాలకు రామానుజన్ ఎటువంటి పుస్తకాలను తిరగేయకుండా వాటి సాధనలను అలవోకగా కనుక్కునేవారు. 3,500 గణిత ఫలితాలను సమీకరించిన రికార్డును సొంతం చేసుకున్న మేధావి. 1903లో మద్రాసు విశ్వ విద్యాలయంలో స్కాలర్‌షిప్ వచ్చింది. లెక్కల వల్ల కొడుకుకి పిచ్చి పడుతుందేమోనని భయపడిన రామానుజం తండ్రి ఆయనకు పెళ్ళి చేశారు. సంసారం గడవటం కోసం 25 రూపాయల వేతనం మీద రామానుజన్ గుమాస్తాగా చేరారు. చిత్తు కాగితాలను కూడా బహు జాగ్రత్తగా వాడుకుంటూ గణితమే లోకంగా బతికేవారు. గణితంలో ఆయన ప్రదర్శిస్తున్న ప్రజ్ఞను చూచి ఏ డిగ్రీ లేకపోయినా మద్రాసు విశ్వ విద్యాలయం నెలకు 75 రూపాయల ఫెలోషిప్ మంజూరు చేసింది. 1913లో మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డా.వాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్యర్యపోయి, రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను ఆ కాలంలో ప్రసిద్ధుడైన కేంబ్రిడ్జి ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్డి (1877–1947)కి పంపారు. ఉన్నతస్థాయి గణితజ్ఞుడు రాయగల ఆ ఫలితాలను చూసి వెంటనే రామానుజన్‌ను జి.హెచ్.హార్డీ కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించారు. జీవిత చరమాంకంలో రామానుజన్ రాసిన మ్యాజిక్ స్క్వేర్, ప్యూర్ మాథ్స్‌కు చెందిన నెంబర్ థియరీ, మాక్ తీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధి పొందాయి. 33 ఏళ్ళకే ఆయన 1926, ఏప్రిల్ 26న మరణించారు. ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి గౌరవం పొందిన తొలి భారతీయుడిగానూ, ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ గౌరవం పొందిన రెండో భారతీయుడిగానూ ఆయన చరిత్రకెక్కారు. రామానుజన్ స్వరాష్ట్రమైన తమిళనాడు, ఆ రాష్ట్ర వాసిగా ఆయన సాధించిన విజయాలకు గుర్తుగా ఆయన జన్మదినమైన డిసెంబర్ 22 ను రాష్ట్ర సాంకేతిక దినోత్సవంగా ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 వ సంవత్సరంలో ఆయన 75వ జన్మదినం నాడు, సంఖ్యా శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడుతూ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 2012లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. 125వ జయంతి సందర్భంగా 2014ను భారత ప్రభుత్వం జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది. రామానుజన్ ఆ కాలంలో సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజ సిద్ధమైన గణిత మేధావులతో పోల్చదగిన వారు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన విదేశీ ప్రొఫెసర్ హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం..

# ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం





**బద్వేల్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోం నందు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ వో వినయ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మలేరియా అంతం మనతోనే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు స్థానిక ఎన్జీవోం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారన్నారు. డ్రై డే ఫ్రైడే" అంటే ప్రతి శుక్రవారం నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమం. ఇది ముఖ్యంగా దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పించడం మరియు నీటిని శుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు వ్యాపించకుండా ఉంటాయన్నారు. మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహనా కలిపించడం ఈ దినోత్సవ ముఖ్యోద్దేశ్యం కూలర్లు, ట్యాంకులు వంటి వాటిలో నీరు నిల్వ ఉంచవద్దు.ఇంట్లో ఎక్కడ నీరు



నిండితే అక్కడ మట్టితో నింపండి. ఆ నీటిలో కిరోసిన్ పిచికారీ చేయండి. దీని వల్ల దోమలు పుట్టవు.మీ శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను ధరించండి.అధిక జ్వరం , వణుకు వస్తుంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.ఎప్పుడూ దోమతెరను ఉపయోగించాలి.ఇంటి చుట్టూ పురుగుల మందులు పిచికారీ చేయాలి.రోజూ సన్‌స్క్రీన్ అప్లై చేయడం, క్రమం తప్పకుండా స్నానం చేయాలి.మీ ఇళ్లు, కార్యాలయాల్లోని గదులను ఎయిర్ కండిషన్‌లో ఉంచండి.మీరు ఆరుబయట లేదా ఎక్కడైనా బహిరంగంగా నిద్రిస్తున్నట్లయితే, పడుకునేటప్పుడు దోమతెరను ఉపయోగించండి.ఇంటి చుట్టూ నీరు పేరుకుపోకుండా, ఇంటి చుట్టూ పేరుకుపోయిన నీటిని తొలగించాలి.నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో ప్రయాణించడం లేదా బస చేయడం మానుకోండి.పరివాహక ప్రాంతాల్లో మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు మెడికల్ ఆఫీసర్, డాక్టర్ శరత్ చంద్ర మెడికల్ ఆఫీసర్, డాక్టర్ బి వెంగయ్య హెల్త్ ఆఫీసర్, శివరామిరెడ్డి హెల్త్ ఆఫీసర్. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె చంద్రావతి. హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ మరియు ఏఎన్ఎం ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మేడే జయప్రదం చేయండి ఏఐటీయూసీ ఇర్ల నాగేష్



**బద్వేల్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** మేడే జయప్రదం చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం దగ్గర గేట్ మీటింగ్ నిర్వహించారు . ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ మే ఒకటవ తారీఖున జరగబోయే కార్మిక దినోత్సవాన్ని బద్వేల్ పట్టణంలో ఒక పండగ వాతావరణాన్ని తీసుకురావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సుప్రీం కోర్ట్ నిర్ణయాల మేరకు కనీస వేతనం అమలు చేసి ఇప్పుడు ఉన్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం 36వేల రూపాయలు ఇవ్వాలని ఆప్కోస్ విధానాన్ని అదేవిధంగా కొనసాగించాలని లేకపోతే దానికి మెరుగైన విధానం తీసుకురావాలని వారు అన్నారు. మున్సిపాలిటీ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేసి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహులు. శ్రీనివాసరాజు. గురయ్యా. వెంకటరెడ్డి. ప్రసాద్. నాగరాజు. శ్రీనివాసులు. గోపి. బాబి. వై వెంకట్ రమణ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## కార్యకర్తే అధినేత అన్న మాటను ఆచరణలో పెడుతున్న ఎమ్మెల్యే ఎంజీఆర్..



**పాతపట్నం ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్** ప్రతి శుక్రవారం నియోజకవర్గంలో కార్యకర్తలతో సమావేశం అవుతానన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో శాసనసభ్యులు వారి కార్యాలయం లో కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్యకర్తే అధినేత అనే మాటలను తెలుగుదేశం పార్టీ ఆచరణలో పెట్టింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం అని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉంది. ఇటీవలే కోటి సభ్యత్వలతో చరిత్ర సృష్టించి అతిపెద్ద కుటుంబంగా మారిన నేపద్యంలో కార్యకర్తే అధినేత అని కొనియాడారు.ఈ మేరకు నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తానని, వారి యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం అన్ని విభాగాలు కార్యక్రమాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందిస్తాను. ఇటీవలే జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తమదైన శైలితో నమోదు చేయించిన నాయకులను సన్మానం చేస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గం ఐదు మండలాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.....

# హౌసింగ్ బోర్డు కాలనీలో మద్యం దుకాణం అనుమతులపై తీవ్రంగా వ్యతిరేకిస్తున్న మహిళలు..

### అనుమతులు రద్దు చేయాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం సమర్పణ.





**పాతపట్నం ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్.** ఏపీహెచ్బీ కోలనీలో మద్యం దుకాణం అనుమతులు ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తూ ఏపీహెచ్బీ కోలనీ మహిళాలు వ్యతిరేకిస్తూ శుక్రవారం నాడు శాసనసభ్యులు మావిడి గోవిందరావుని కలిసి వినతి పత్రం అందాచేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఏపీహెచ్బీ కాలనీ ఆవరణలో మద్యం దుకాణం ఉండకూడదని వెంటనే ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి సంప్రదించారు. ఎమ్మెల్యే అనుమతి లేకుండా కనీసం ఆ స్థలం కి సంబంధించి నాకు ఎటువంటి సమాచారం లేకుండా అక్కడ ఎలా పెట్టారని సిఐని ప్రశ్నించారు. ఇక్కడ నా అక్క చెల్లెలు అందరూ వచ్చి వేదనకు గురవుతున్నారని తక్షణమే అక్కడి నుండి మధ్యం దుకాణం తరలించాలని ఆదేశించారు.అలాగే పాతపట్నం ఎక్సైజ్ శాఖ వారికి వినతిపత్రం అందించమని ఏపీహెచ్బి కోలనీ వాసులకు ఆదేశించారు. నా అక్క చెల్లెలు బాధపడితే నేను చూడలేనని వారికి తగు పరిష్కారం వెంటనే చూపిస్తానని శాసనసభ్యులు ఏపిహెచ్బి కాలనీ మహిళలకు మాట ఇచ్చారు.అనంతరం ఏపీ హెచ్బీ కాలనీ వాసులు అందరూ ఎక్సైజ్ కార్యాలయం కి వెళ్ళగా అక్కడ సిఐ అందుబాటులో లేనందువలన అక్కడ వినతిపత్రం సమర్పించి తదుపరి మద్యం దుకాణాలను సందర్శించి వారిని కూడా ఇక్కడ తక్షణమే అమ్మకాలని




నిలిపివేయాలని ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ మద్యం దుకాణాన్ని ఖాళీ చేయాలని ఎమ్మెల్యే చెప్పారని వాళ్లకు తెలియచేసారు.. కోలనీ వాసులందరూ ముక్తకంఠంతో ఇక్కడ మద్యం దుకాణం,డాబాని అనుమతులు రద్దు చేయాలి, లేనిచో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని మీడియా ముఖంగా తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీహెచ్బీ కాలనీ వాసులు మహిళలు పాల్గొన్నారు.

## దబ్బపాడు లో త్రాగు నీరు లేక ఖాళీ కుండలతో నిరసన వ్యక్తం చేసిన మహిళలు...



**పాతపట్నం ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండలంలోని దబ్బపాడు గ్రామంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి స్థానిక ప్రజలు మండల నాయకులతో కలసి శుక్రవారం నాడు ఖాళీ బిందులతో నిరసన తెలియజేశారు. ఈ కూటమి పాలనలో వేసవి కాలం సమీపించినప్పటికీ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాని, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గాని నీటి ఎద్దడి పై ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యంగా ఉందని ఎన్నికల ముందు అనేక హామీలను గుర్తించి నేడు కనీసం తాగడానికి కూడా మంచి నీళ్లు ఇప్పించలేని పరిస్థితిలో ఉంది ఈ కూటమి ప్రభుత్వం. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో జల్ జీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గంలో 95 శాతం పని జరిగినా మిగిలిన ఐదు శాతం పనులు పూర్తి చేయకుండా 11 నెలల పాలన పూర్తి కావస్తున్న ప్రజలకు నీరు అందించలేని పరిస్థితిలో ఈ కూటమి ప్రభుత్వం ఉందని ఇప్పటికైనా రెడ్ బుక్ రాజ్యాంగం అమలుపై ఉన్న శ్రద్ధ ప్రజలకు, ప్రజల కనీస అవసరాలైనా త్రాగు నీరు,సాగునీరు,మౌలిక వసతులు కల్పన పై దృష్టి సారించాలని హితవు పలికారు.

# 11 నెలలుగా గుర్తుకురాని భవన నిర్మాణ కార్మికులు

**కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** పిఠాపురం, అంబెడ్కర్ భవన్ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని కోరుతూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో పిఠాపురం అంబేద్కర్ భవన్ నందు ఏర్పాటుచేసిన వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి వినతిపత్రం అందించారు. దీనికి పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ ఇంకా కార్మికుల సంక్షేమ పథకాలు మొదలెట్టలేదా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తక్షణం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. రమణరావు, ఆర్.వి. నరసింగరావు మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు చేస్తున్న అన్యాయాన్ని మేము అధికారంలోకి రాగానే సరిచేసి న్యాయం చేస్తామని, ఇందుకు 2 కోట్ల ఆర్థిక సహకారం కార్మికులకు అందిస్తానని ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలు 11 నెలలలో ఒక్క సారి కూడా పవన్ కళ్యాణ్ గారికి గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కార్మికుల దుర్భర పరిస్థితులు గమనించి మానవతా



దృక్పధంతో భవన కార్మికుల సంక్షేమ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విస్తృత పోరాటాలకు కార్మికులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కెవి.గోపాలరావు, కరణం విశ్వనాథం, దేగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవర ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కు ఆహ్వానం



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల పరిధిలోని లక్ష్మీ తండాలో ఈనెల 29వ తేదీ జరగనున్న గ్రామ దేవర ఉత్సవాలకు హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కు శుక్రవారం జడ్పిటిసి పులికొండ నాయక్, వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులు రమావత్ వెంకటేష్ నాయక్, వైఎస్ఆర్సిపి నాయకులు రమావత్ రాజు నాయక్, స్థానిక ప్రజలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ తప్పనిసరిగా దేవర ఉత్సవాలకు హాజరై అమ్మవారి ఆశీర్వాదము లు తీసుకుంటానని తెలియజేశారని జెడ్పిటిసి పులికొండ నాయక్ తెలిపారు.

# 139 వ మే డే ను జయప్రదం చేయండి

### కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే ఆర్ఎస్ఎస్,బిజెపి సర్కారు తెచ్చిన లేబర్ కోడ్ల రద్దుకై పోరాటాలను తీవ్రతరం చేద్దాం



**గుంతకల్లు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** శుక్రవారం పట్టణంలోని న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో139 వ అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని బి,సురేష్ మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం కార్మికులను,రైతంగాన్ని కార్పొరేట్లకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబరు కోడ్లు, అగ్రి మార్కెటింగ్ చట్టాలు తీసుకొని వస్తున్నద ని వాటిని వ్యతిరేకిస్తూ తమ న్యాయమైన సమస్యల పై పోరాడే కార్మికుల్ని, రైతులను అణిచివేతకు గురి చేస్తున్నద ని,ప్రశ్నించే గొంతుల పైన హిందూ మతోన్మాద ఫాసిస్టు ప్రభుత్వం అమానుష చర్యల కు పాల్పడడం జరుగుతు. న్నది.ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులను బడా పెట్టు బడిదారులకు బానిసలుగా చేస్తూ లేబర్ కోడ్లు తీసుకురా వడం జరుగుతున్నది.గత కార్మిక చట్టాలను కొనసాగిం చాలనీ,ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు,స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలనీ, నియంత్రణ చేయాల్సింది గ్లోబల్ పెట్టుబడిని తప్ప గ్లోబల్ శ్రమశక్తిని కాదని తదితర డిమాండ్స్ కోసం ఉద్యమించాలని ఐ.ఎఫ్.టీ. యు జాతీయ కమిటీ పిలుపునిస్తున్నది.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చెయ్యాలి,ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలి,కనీస వేతనము నెలకు 26,000 ఇవ్వాలి , అసంఘటిత రంగ కార్మికు లందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అప్కాస్ ను రద్దు చేసి ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికులను తిరిగి దళారీల కబంధ హస్తల్లో ఇరికించేందు కు ప్రయత్నాలు చేస్తున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చర్యలను వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే కార్మికులు తమ హక్కులను కాపాడుకుంటా రని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రామాంజనే యులు,కమిటీ సభ్యులు రామ్ దాస్,నారాయణ,భాష, విశ్వనాథ్, జానయ్య, గోపి కృష్ణ,గడేకల్ రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# పద్మవిభూషణ్ కస్తూరి రంగన్‌కు యస్వీయూ అశ్రునివాళి



ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం "పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ "కు అశ్రు నివాళులు అర్పించింది. సుప్రసిద్ధ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాజీ ఛైర్మన్ ,భారతదేశ అంతరిక్ష విభాగ శాస్త్రవేత్త, నూతన విద్యా విధానాల రూపశిల్పి, పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతి పట్ల శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. డాక్టర్ కస్తూరిరంగన్ ఈరోజు ఉదయం బెంగళూరులో 84 సంవత్సరాల వయసులో పరమపదించారు. యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు డాక్టర్ కస్తూరిరంగన్‌తో దీర్ఘకాల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ , అంతరిక్ష విజ్ఞాన శాస్త్రం , జాతీయ విద్యా అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టర్ ఆఫ్ సైన్స్ (డి.ఎస్.సి) గౌరవ డిగ్రీని ప్రదానం చేసిందని పేర్కొన్నారు. అలాగే విశ్వవిద్యాలయంతో వారికి మరింత దృఢమైన అనుబంధాలు వున్నాయని, జూన్ 2022లో యస్వీయూలో జరిగిన స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా వారు హాజరయ్యారని గుర్తుచేసుకున్నారు.ఆ సమయంలో ఆయన జాతీయ విద్యా విధానం (%బీజూ%) 2020ని రూపొందించే కమిటీ ఛైర్మన్‌గా పనిచేస్తున్నా , యస్వీయూను సందర్శించి గొప్ప సందేశాన్ని అందించారని తెలిపారు. "దేశం అత్యంత గౌరవనీయమైన , శాస్త్రీయ ఆలోచనా పరులైన మేధావుల్లో ఒకరిని కోల్పోయింది . డాక్టర్ కస్తూరిరంగన్ అంతరిక్ష శాస్త్ర రంగంలో ఒక దిగ్గజం మాత్రమే కాదు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి శ్రేయోభిలాషి కూడా. ఆయన మరణం శాస్త్రీయ మరియు విద్యా వర్గాలకు తీరని లోటు." అని తన సంతాప సందేశంలో ఉపకులపతి పేర్కొన్నారు. 1994 నుండి 2003 వరకు ఇస్రోలో డాక్టర్ కస్తూరిరంగన్ పదవీకాలం భారతదేశ అంతరిక్ష కార్యక్రమంలో పరివర్తన యుగానికి నాంది పలికింది. ఉపగ్రహ సాంకేతికత, లాంచ్ వెహికల్ అభివృద్ధి, వ్యూహాత్మక అంతరిక్ష కార్యకలాపాలలో గణనీయమైన పురోగతి సాధించింది. వారు ప్రణాళికా సంఘం సభ్యుడిగా, పార్లమెంటు సభ్యుడు (రాజ్యసభ) గా, ప్రతిష్టాత్మక సంస్థల ఛాన్సలర్‌గా నిర్వహించిన పాత్రలు జాతీయ పురోగతికి సోపానాలైనాయి. ఒకశ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారి కుటుంబానికి హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేసింది.

# 2025 ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్న శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థులు

ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో ఎస్ఎస్‌బిజ - టిబిఐ వారి నిధి- ప్రయాస్, డి. కుందన సాయి, వ్యవస్థాపక , ఆవిష్కరణ లో ఆమె చేసిన అద్భుతమైన కృషికి గుర్తింపుగా ఇన్నోవేషన్ అవార్డుతో సత్కరించబడ్డారు. ఏప్రిల్ 24, 2025న రుస (రూస) 2.0 - ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం 2025 వేడుకల సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఎస్ పి ఎం వి విలో బయోటెక్నాలజీ విద్యార్థిని అయిన డి. కుందన సాయి, ఫ్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో కలుషితమైన నీటిని శుద్ధి చేసే లక్ష్యంతో ఆల్గల్ ఆధారిత నీటి పునరుజ్జీవన పరికరం కోసం ఒక నమూనాను అభివృద్ధి చేశారు. ఎస్ఎస్‌బిజ %-% టిబిఐ మార్గదర్శకత్వం మరియు ఇంక్యుబేషన్ కింద నిధి- ప్రయాస్, ప్రోటోటైప్ గ్రాంట్ కుందన సాయి అందించడం ద్వారా ఆమె నమూనాను అభివృద్ధి చేసింది ఈ విజయానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ, రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్. రజని ,ఎస్ఎస్‌బిజ %-% టిబిఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ జె. సూర్య కుమార్ కుందన సాయి టిబిఐ బృందాన్ని అభినందించారు. ఆవిష్కరణలు , పరిశోధనలను ఉపయోగించి సమాజ శ్రేయస్సుకు పరిష్కారాలు కనుగొన్న అందుకు కుందన సాయి ప్రశంసించారు.




# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయి ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమం.



ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సిబిఎస్ఈ సంయుక్తంగా సిబిఎస్ఈ పాఠశాలల ప్రిన్సిపాళ్లకు 25వ ఉ 26వ ఏప్రిల్, 2025 తేదీలలో రెండు రోజుల జాతీయ స్థాయి ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఇండియా లోని వివిధ రాష్ట్రాల నుండి 50 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొ. పి. విజయలక్ష్మి, డీన్, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ హ్యూమానిటీస్ అండ్ మానేజ్మెంట్, మరియు ప్రొ. టి.సుధ, డీన్, స్కూల్ ఆఫ్ సైన్సెస్ విశ్వవిద్యాలయం మహిళలను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి 42 ఏళ్ళ క్రితం స్థాపించబడిందని, గురువులు తమ జ్ఞానం, నైపుణ్యాలు, నైతిక విలువలను విద్యార్థులకు సరిగ్గా అందించడమే సమాజం ఉపాధ్యాయులకు అప్పగించిన బాధ్యత అని అన్నారు. ప్రవేశం, సమానత్వం, నాణ్యత, అందుబాటు, మరియు బాధ్యత అనే ఐదు ప్రధాన సూత్రాల ఆధారంగా రూపుదిద్దుకున్న జాతీయ విద్యా విధానం (%బీజూ%) 2020 భవిష్యత్తులో జాతీయ మరియు ప్రపంచ స్థాయి సవాళ్లను ఎదుర్కొనే విధంగా యువ మేధావులను సిద్ధం చేసేందుకు తోడ్పడుతుందని అన్నారు. ఇక్కడ అధ్యాపకులు అందరూ లైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్ లో శిక్షణ పొందారని, కొత్తగా చేరే విద్యార్థినులందరికీ మొదటి సెమిస్టర్ లోనే లైఫ్ స్కిల్స్ పై అవగాహన కల్పించి వారు అర్థవంతమైన జీవితాన్ని గడిపే వ్యక్తులుగా తయారు చేస్తామని అన్నారు. అంతేకాక యూనివర్సిటీ లో విద్యతో పాటు సామాజిక మరియు భావోద్వేగ నైపుణ్యాలపై కూడా గట్టి పట్టుదలతో ఉందని అన్నారు. ఎన్ ఈ పీ 2020 ప్రకారం, ప్రతి పాఠశాలలో ఒక నైపుణ్య విషయాన్ని తప్పనిసరిగా చేర్చాలని చెప్పారు. విద్యార్థులకు సరికొత్త సాంకేతిక పోకడల పైన అవగాహన కల్పించాలని అలానే వారికి స్ఫూర్తిని కలిగించే విజయ గాథలను కూడా చేపడుతున్న వివిధ కార్యక్రమాలైన పరిశోధన, సామాజిక సేవ కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్స్, ప్రాజెక్ట్స్, మెంటార్షిప్ విధానం, ఇండక్షన్ ప్రోగ్రాం, కెరీర్ కౌన్సిలింగ్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్షిప్ మొదలైన అంశాలను గూర్చి వివరించారు. ప్రొ. బి.జి అమూదవల్లి, ఎన్ ఈ పి కోఆర్డినేటర్ మాట్లాడుతూ కార్యక్రమ లక్ష్యాలను, పాఠశాల విద్యలో, ఎన్ ఈ పి 2020 కాగ్నిటివ్ నైపుణ్యాల అభివృద్ధిపై మాత్రమే కాకుండా, వివరించాలని సూచించారు. టీచర్స్ కి ఇలాంటి ఎక్స్‌పోజర్ విజిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, ఆన్‌లైన్ లో కూడా ఇలాంటి నైపుణ్య కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వీటి ద్వారా టీచర్లు లబ్ధి పొందాలని కోరారు ఈ ప్రారంభ కార్యక్రమంలో డీన్స్, వివిధ రాష్ట్రాలనుండి విచ్చేసిన 50 మంది సి.బి.ఎస్.ఈ ప్రిన్సిపాల్ లు విద్యా విభాగం అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.




**పోడూరు /ఆచంట.ఏప్రిల్ 25,ప్రజాజ్యోతి న్యూస్.** భూస్వాముల ఆధీనంలో ఉన్న భూములను వదిలేసి నిరుపేద ఇల్లును కూల్చడం దుర్మార్గంపు చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. రఘురామకృష్ణన్ రాజు బాష, అహంకారపూరిత వైఖరికి నిరసనగా శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆచంట కచేరి సెంటర్లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డౌన్ డౌన్ రఘురామకృష్ణరాజు, ఆయన చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ హోదాలో ఉంటూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు పై ఆయన వాడిన భాష సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని, ఆయన తిట్లు శాపనార్థాలు వల్ల కమ్యూనిస్టులకు పోయేదేమీ లేదని అన్నారు. ఉండి నియోజకవర్గంలో పేదల ఇల్లు కూల్చివేతకు వ్యతిరేకంగా సిపిఎం చేస్తున్న న్యాయమైన పోరాటం పై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు స్పందించిన తీరు చాలా దారుణం అన్నారు. కాలువ గట్టుపై ఉన్న పేదల వల్లే నీరు కలుషితం అవుతుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇల్లు కట్టి ఇస్తామని చెబుతున్న కట్టుకున్న ఇల్లును కూల్చే పనుల్లో రఘురామ కృష్ణంరాజు బిజీబిజీగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు, మండల కమిటీ సభ్యులు తలుపూరి బుల్లబ్బాయి, ఎస్ వి ఎన్ శర్మ,సిర్రా నరసింహమూర్తి, సీనియర్ నాయకులు బండి రంగారావు, తోటపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ముష్కరులదాడిలో అసువులు బాసిన పర్యాటకులకు యస్వీయూలో నివాళి



ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి ఇటీవల కాశ్మీర్లోని పెహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయకులు మరణించడం పట్ల యస్వీయూలోని పరిపాలనా భవనం ముందు విశ్వవిద్యాలయం అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మరణించిన వారి ఆత్మలకు నివాళిగా, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఉద్యోగులు శుక్రవారం పరిపాలన భవనం ముందు సమావేశమయ్యారు అశువులు బాసిన వారికి నివాళులు అర్పించడానికి ఒక క్షణం మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ ఇది చాలా బాధాకరమైన సంఘటన అని, ఇలాంటి సంఘటనలు మనసును బాధిస్తున్నాయని,ఈ దుఃఖ సమయంలో దేశానికి తమ అచంచల మద్దతును తెలియజేస్తున్నామని ,బాధితులకు వారి కుటుంబాలకు సంఘీభావం తెలియజేస్తున్నామని అన్నారు. యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ ఇలాంటి దుర్మార్గపు దాడులను దేశం మొత్తం ఏక తాటిపైకి వచ్చి ఖండిస్తుందని, మనం సమైక్యంగా వున్నామని , అన్ని గొంతుకలు కలిసి ఇలాంటి దాడులను తిప్పికొట్టాలని కోరారు.మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేశారు.

## ప్రజా సమస్యలపై విమర్శించడం నేర్చుకో ఆర్ఆర్ఆర్. సిపిఎం



పోడూరు /పెనుగొండ, ఏప్రిల్ 25,ప్రజాజ్యోతి న్యూస్. ఆర్ ఆర్ ఆర్ ప్రజాసమస్యలపై విమర్శలు మానుకోవాలని భారత రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛగా మాట్లాడే హక్కు ఇచ్చింది ఇతరులను దూషించడానికో, లేదా వ్యక్తిగత దాడులు చేయడం కోసమో కాదనిఎమ్మెల్యే రఘురామకృష్ణరాజును ఉద్దేశించి సిపిఎం పార్టీ పెనుగొండ మండల కార్యదర్శి షేక్ పాదుషా అన్నారు. శుక్రవారం త్యాగశీలి, ప్రజా నాయకుడు రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి వి శ్రీనివాసరావు ను అసభ్యకరంగా దూషిస్తూ, బెదిరిస్తూ మాట్లాడిన రఘురాం కృష్ణంరాజు వ్యాఖ్యలను ప్రజలందరూ ఖండించాలని కోరుతూ పెనుగొండ గోంగూర తూము సెంటర్లో సిపిఎం పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రఘురాం కృష్ణంరాజు పెద్దల కొమ్ముకాస్తూ పేదల ఇళ్లను పోలీసులను పెట్టి ధ్వంసం చేయడాన్ని ప్రశ్నించడం సిపిఎం పార్టీ హక్కు అన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు ప్రశ్నించడం రఘురాం కృష్ణంరాజుకు బాధ కలగడం అతిశయోక్తి కాదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గుణపాఠంతో ఎమ్మెల్యేకు ఇంకా జ్ఞానోదయం కాకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా ఉండి ఎమ్మెల్యే సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని, తొలగించిన పేదల ఇండ్లు స్థానంలో పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగిశెట్టి గంగారావు, కప్పల రత్నరాజు, నీలాపు ఆదినారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళు

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశం
ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ – ప్రజా జ్యోతి, ఏప్రిల్ 25** ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో నందిగామ మండలం మరియు పట్టణము ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటిసమస్యలు,రెవెన్యూ, గృహ నిర్మాణాలు,కరెంటు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎక్కడికక్కడ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పని చేస్తుందని అలానే ప్రజాక్షేత్రంలో ఎక్కడ సమస్యలు తలెత్తిన వాటిని పరిష్కరించే దిశగా ప్రజల వద్దకే కూటమి ప్రభుత్వం నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని అధికారులకు ఆదేశాలు జారీచేసి పరిష్కరించే దిశగా పనిచేయుట కొరకే ప్రతి శుక్రవారం మండల కేంద్రాలలో ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకే వచ్చి ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజా దర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈనెల 30వ తారీకుతో ఈకేవైసీ గడువు పూర్తవుతుందని ప్రజలకు ప్రభుత్వం నుంచి ఏదైనా సంక్షేమ ఫలాలు రావాలంటే తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు ఈకేవైసీ పూర్తి చేసుకుని ఉండాలని, నియోజకవర్గంలో ఇంకా 15,977 మంది ఇంకా ఈకేవైసీ చేయించుకోవాలని తక్షణమే అధికారులు ప్రజలను వివేకవంతులను చేసి ఈనెల 30వ తారీకు లోగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచన చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రజలు, కూటమి నేతలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ సిపిఐ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన




**బద్వేల్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** ఏప్రిల్ 22న బైసరాన్, పహల్గాంలో నిరాయుధ పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని సిపిఐ(యమ్- యల్) లిబరేషన్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని, ఈ దాడిలో మరణించిన మరియు గాయపడి న బాధితులకు పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నదని, బాధిత కుటుంబాలకు సంఘీభావం ప్రకటిస్తూ, ఉగ్రదాడిని ఖండిస్తూ బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్ల సర్కిల్లో కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య మరియు జిల్లా నిర్మాణ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ, మొన్నటి దినం జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని చంపడం చాలామందిని గాయపరచడం దారుణమని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మేల్కొని పద్ధతి వైఫల్యాలను సరిదిద్దుకొని తక్షణమే రక్షణ శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. జమ్మూ-కాశ్మీర్లో పరిస్థితులు సాధారణంగా మారాయని మోదీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం, జాతీయ భద్రత గురించి వారి గొప్పలు ఈ దాడితో పటాపంచలయ్యాయని ఈ ప్రాంతంలో నివాసితులైన వలస కార్మికులపైన, ఇప్పుడు పర్యాటకులపైనా దాడులు పెరిగిపోతుండడంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. జమ్మూ కాశ్మీర్లో పూర్తిగా శాంతి నెలకొందని బీజేపీ పలుమార్లు ప్రకటనలు చేస్తున్న నేపథ్యంలో వరుసగా జరుగుతున్న ఈ హింసాత్మక ఘటనలు వారి ప్రకటనలు బూటకత్వాన్ని బట్టబయలు చేస్తున్నాయని,ఆ ప్రాంతం ఇప్పటికీ బలగాలతో నిండి ఉందని అయినా మోడీ పాలనలో ఉగ్ర దాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యం పీక నులుముతూ తీవ్ర నిర్బంధాన్ని కొనసాగించే ప్రభుత్వ వ్యూహం శాంతి భద్రతలను కాపాడ లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటనను జాతి ఉన్మాదాన్ని, మతవిద్వేషాన్ని రెచ్చగొట్టడానికి వాడుకోవాలనే ప్రయత్నాలను ఖచ్చితంగా ఖండించాలని ఇటువంటి సంక్లిష్ట సమయంలో, దేశవ్యాప్తంగా ప్రజలు ఐక్యంగా వుంటూ, ఈ ఘటనలను రాజకీయంగా లాభపడేందుకు ఉపయోగించుకునే విభజన శక్తుల కుట్రను ఎదిరించాలని, అలాగే మోడీ ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్ సభ్యత్వం రద్దు చేసి, ద్వైపాక్షిక సంబంధాలను వాణిజ్య ఒప్పందాలను నిలుపుదల చేసే విధంగా తీర్మానం చేయించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్య. విద్యార్థి సంఘం జిల్లా నాయకులు బండి అనిల్. నియోజకవర్గం పార్టీ నాయకులు రామరాజు, కే బాబు, విజయరావు, నారాయణ, జయరామరాజు, చిన్న, చంద్రపాల్, పాండు, సుబ్రమణ్యం, చెన్నయ్య, గుర్రప్ప, శివశంకర్, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు గోదావరి వైఎస్ఆర్సీపీ జిల్లా సెక్రెటరీగా

# వంబోలు పాసిబాబు నియామకం



**తూర్పుగోదావరిజిల్లా, తాళ్లపూడి మండలం,ఏప్రిల్24 ప్రజాజ్యోతి న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సీపీ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా, వివిధ విభాగాలకు అధ్యక్షులనునియమిస్తున్నారుఇందులో భాగంగానే తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రెటరీ గా తాళ్లపూడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్, మరియు యువజన అధ్యక్షులు గా పార్టీకి ఎన్నో సేవలు అందించిన వంబోలు పొసిబాబు ని నియమించారు. ఈ నియామకం ద్వారా పార్టీలో మరింత జోష్ పెరిగిందని పార్టీ సీనియర్ నాయకులు అభినందనలు తెలియజేశారు. నిజాలను నిర్భయంగా మాట్లాడే తత్వం, అలాగే పార్టీ పట్ల విధేయత కలిగి ఉండటం ఈ నియామకానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ఈ నియామకం ద్వారా, వైఎస్ఆర్సీపీ మరింత బలపడుతుందని పార్టీ నాయకులు భావిస్తున్నారు. వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన మీద ఉంచిన నమ్మకాన్ని పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. జిల్లా వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకటరావు కి మరియు తాళ్లపూడి మండలం వైకాపా నాయకులు, కార్యకర్తలకు, నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని జిల్లా వైఎస్ఆర్సిపి నూతన సెక్రటరీ పదవిని అందుకున్న వంబోలు పోసి బాబు తెలియజేశారు.

## పిల్లల భద్రత ను తల్లిదండ్రులు దృష్టిలో ఉంచుకోవాలి

**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం,ఏప్రిల్24 ప్రజాజ్యోతి న్యూస్** గురువారం నుంచి ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకువేసవి సెలవులు ప్రకటించినసంగతి అందరికీ తెలిసిన విషయమే. ఈ సందర్భంలో పిల్లలు ఆట పాటలకు మరియు స్నానాలకు గోదావరి నది, కాలువలు, చెరువుల వంటి నీటి ప్రాంతాలకు వెళ్లే తరుణంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకుంటూ ఒక కంట కనిపెడుతూ ఉండాలని తాళ్లపూడి ఎస్సై. టి. రామకృష్ణ కోరారు. ఈత రాక విద్యార్థులు ప్రమాద బారిన పడే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి గోదావరి నదిలో ఎత్తు, పల్లాలు తెలియక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గోదావరి స్థానాలకు పిల్లలను పంపొద్దని హెచ్చరించారు. పిల్లల భద్రత దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు



## హెల్మెట్ ధరించి మీ ప్రాణాలను కాపాడుకోండి

దయచేసి హెల్మెట్ పెట్టుకోండి, అది మీ తలకు రక్షణగా ఉంటుంది
సీఐ వై వి వి ఎల్ నాయుడు



**ప్రజాజ్యోతి, నందిగామ – ఏప్రిల్ 25** నందిగామ పట్టణం వై జంక్షన్ లో పట్టణ సీఐ వైవిఎల్ నాయుడు మరియు ఎస్ఐ అభిమన్యు వాహన తనిఖీలు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాన దారులతో మాట్లాడుతూ తలకు హెల్మెట్ ధరించండి అదే మిమ్మల్ని కాపాడుతుందని, పదే పదే చెప్పారు. ఇంటిదగ్గర వాహనం తీసుకొని రోడ్డుపై నడిపేటప్పుడు తప్పకుండా తలకు హెల్మెట్ ధరించాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అభిమన్యు నందిగామ పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ ప్రారంభం

రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్ బుకింగ్ విధానాలపై అవగాహన.
సబ్ రిజిస్టర్ నాగేశ్వరరావు




**ప్రజాజ్యోతి, కంచికచర్ల – ఏప్రిల్ 25** కంచికచర్ల పట్టణంలో నేటి నుంచి సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్లు జరుగుతాయని స్థానిక సబ్ రిజిస్టర్ నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలోని రిజిస్ట్రేషన్ సంబంధించి స్లాట్ బుకింగ్ విధానం గురించి కంచికచర్ల సబ్ రిజిస్టార్ నాగేశ్వరరావు రియాల్టర్స్ కి, దస్తావేజు లేఖరులకి సొసైటీ సెక్రటరీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్లాట్ బుకింగ్ మూడు విధాలుగా బుక్ చేసుకోవచ్చని మొదటిది పబ్లిక్ డేటా ఎంట్రీ విధానం ద్వారా స్లాట్ బుక్ చేసుకోవచ్చన్నారు అదేవిధంగా ఐ జి ఆర్ స్ సైట్ లోని స్లాట్ బుకింగ్ సర్వీస్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చున్నారు మూడవది సబ్ రిజిస్టర్ ఆఫీసులోని సబ్ రిజిస్టర్ సమకూర్చిన క్యూఆర్ %ు=% కోడ్ స్కానింగ్ చేయడం ద్వారా చేసుకోవచ్చని సూచించారు. స్లాట్ బుక్ చేసే సమయానికి ఇరు పార్టీలు సాక్షులు అందుబాటులో ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పది నిమిషాల్లో పూర్తవుతుంది అని తెలిపారు ఈ ప్రక్రియ వల్ల ప్రజలకు సమయం ఆదా అవుతుంది అని రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రిజిస్ట్రేషన్లు సులభతరం చేసేందుకు ఈ విధానం ప్రవేశ పట్టడం జరిగిందని దీనిని ప్రజలు రైతులు, అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల దస్తావేజు లేఖర్లు, స్టాంపు వైన్డర్లు, భూ యజమానులు, సొసైటీ సెక్రటరీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపులపై ఈగల్ టీం దాడులు



**నందిగామ, ప్రజా జ్యోతి – ఏప్రిల్ 25** నందిగామ పట్టణంలోని పలు మెయిన్ రోడ్ లో ఉన్న సీతారామ మెడికల్ ఎంపోరియం మెడికల్ షాపులపై డ్రగ్స్ అధికారులు మరియు విజిలెన్స్ అధికారులతో ఆకస్మిక సోదాలు నిర్వహించార దాంతో పట్టణంలో ఉన్న మెడికల్ షాపుల అసోసియేషన్ యజమానులు కొందరు ఆ సమాచారం తెలుసుకుని నందిగామ లో ఉన్న మెడికల్ షాప్ యాజమాన్యం మొత్తం కలిసి మెయిన్ రోడ్ లో ఉన్న సీతారామ మెడికల్ షాపు పై దాడులు నిర్వహిస్తున్న అధికారులు దగ్గరికి వచ్చి వెంటనే వెళ్ళిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు . ఎప్పుడూ వందలాది మందికి వినియోగదారులతో ఎప్పుడు రద్దీగా ఉండే కీలక సీతారామ మెడికల్ షాపు లక్ష్యంగా చేసుకుని ఈ బృందం సోదాలు నిర్వహించడం వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశమైంది.చాలాసేపు మెడికల్ షాపులో డ్రగ్స్ అధికారులకు మరియు పట్టణ అధ్యక్షులు రాము వాగ్వాదం చోటు చేసుకుంది అధికారులు లంచం అడిగారని లంచం ఇస్తే ఏదైనా అమ్మొచ్చా అని అధికారులను నిలదీశారు. లంచం అడిగినట్టు మా దగ్గర రికార్డింగ్ లు ఉన్నాయని ఏచూరి రాము ఆరోపించారు.

## బంగారు తిరుచ్చి పై శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షం.



**ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు బంగారు తిరుచ్చి వాహనంలో భక్తులకు దర్శనమిచ్చారు.. భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తి పరవశంలో ఓలలాడారు.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి ప్రతి శుక్రవారం ఊరేగింపు ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొల్పి అర్చన, అభిషేకాధి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తర్వాత భక్తులకు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.మధ్యాహ్నం శ్రీ పద్మావతి అమ్మవారిని శుక్రవారం తోటకు వేంచేపు చేసి అభిషేకాలు నిర్వహించారు.సాయంత్రం సుగంధ పరిమళ పుష్పాలు వజ్రాభరణాలతో శోభాయమానంగా అలంకరించిన అమ్మవారి ఉత్సవర్లను బంగారు తిరుచ్చి వాహనం పై అధిష్టింపజేసి నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు..భక్తులు అమ్మవారికి నిరాజనాలు పట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఊరేగింపులో ఏ .ఈ. ఓ దెవరాజులు,వాహనం ఇన్స్పెక్టర్ సుభాస్కర్, ఏ.వి.ఈ. ఓ సతీష్ కుమార్ , అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో అంతర్ రాష్ట్ర ఉమ్మడి దాడులు



**పాతపట్నం ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి న్యూస్..** ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో జరుగుతున్న నాటు సారా తయారీ,అమ్మకాల పై శ్రీకాకుళం డిప్యూటీ కమీషనరు డి. శ్రీకాంత్ రెడ్డి ఉక్కు పాదం మోపారు. శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రొహిబిషన్ %ు% ఎక్సైజ్ ఆఫీసర్ సి.హెచ్. తిరుపతి నాయుడు ఒడిశా రాష్ట్ర గంజాం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్లు సంయుక్తముగా తే25.04.2025 డి న దాడులు నిర్వహించారు. ఆంధ్రా లోని పాతపట్నం,కొత్తూరు మండలాల యొక్క ఆంధ్ర-ఒడిశా బోర్డర్ నందు ఉన్న ఒడిశా గ్రామాలైన 1) సింగుపూర్, 2) నేరేడిగూడ, 3) శిరడా మరియు 4) గురిసింగిగూడ గ్రామాలపై శ్రీకాకుళం అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ %ు% ఎక్సైజ్ రామచంద్రరావు వారి పర్యవేక్షణలో శ్రీకాకుళం డి.పి.ఈ.ఓ. అయిన సి..హెచ్. తిరుపతి నాయుడు మరియు ఎన్ఫోర్స్మెంట్ ఇన్చార్జ్ ఏ.ఈ.ఎస్. ఎం. శ్రీనివాసరావు, ఒడిశా రాష్ట్ర గజపతి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ కుమార్ సాహు ఆధ్వర్యములో శ్రీకాకుళం ఎన్ఫోర్స్మెంట్ విభాగము, పాతపట్నం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్. ఈ.ఎస్.టాస్క్ ఫోర్స్, ఏ.ఈ.ఎస్. టాస్క్ ఫోర్స్. పాతపట్నం మొబైలు స్క్వాడ్, పొందూరు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, అమదలవాలస ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, కొత్తూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది మరియు ఒడిశా రాష్ట్ర ఎక్సైజ్ సిబ్బంది, పర్లాఖిముండి, కాశీనగర్ పోలీస్ సిబ్బంది, ఏ.పి.ఆర్.ఫోర్స్, ఎక్సైజ్ ఇంటెలిజెన్స్, ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, అడిషనల్ తహశీల్దార్-కం-ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో సంయుక్తముగా దాడులు జరిపి సుమారు 10600 లీటర్ల పులిసిన బెల్లపు వూటను ధ్వంసం చేసి, 1120 లీటర్ల నాటు సారాయిని స్వాధీనము చేసుకొని కేసులు నమోదు చేయడమైనదని ఒక ప్రకటనలో శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ %ు% ఎక్సైజ్ ఆఫీసర్ సి.హెచ్. తిరుపతి నాయుడు తెలిపారు.

# పిఏసి మెంబర్‌గా తమ్మినేని సీతారాం

**మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు**

**పుష్పగుచ్ఛం తో శుభాకాంక్షలు వెల్లువ**



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ సలహా కమిటీ ( పొలిటికల్ అడ్వైజరీ కమిటీ) సభ్యులుగా ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ ,జిల్లా పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం ను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ సందర్భంగా వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు తమ్మినేనిను ఆమదాలవలస లో స్వగృహం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోట గోవింద రావు మాట్లాడుతూ సీతారాం ను పి. ఏ.సి మెంబర్ గా పార్టీ అధిష్ఠానం నియమించడం తో శ్రీకాకుళం జిల్లాలో వైసిపి పార్టీ మరింత బలోపేతం చెందుతుందన్నారు. పార్టీ బలోపేతానికి తమ్మినేని చేసిన కృషికి పార్టీ అధిష్ఠానం ఆయనకు సముచిత స్థానం కల్పించడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రా పురం సర్పంచ్ ప్రతినిధి చల్ల సింహాచలం , జొన్న వలస ఆరోణాచ్ ప్రతినిధి గొంటి కృష్ణ , తో టాడ సర్పంచ్ ప్రతినిధి బెండి జయరాం ,వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీరొచ్చాక మా సమస్యలు తీరాయి



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి ప్రతినిధి** ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు తెలిపిన పిఠాపురం ప్రజలు ప్రజలతో మమేకమై వారి ఆకాంక్షలు, సమస్యలు తెలుసుకొన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు 'మీరొచ్చాక మా సమస్యలు తీరాయి సర్.. ఇళ్ల పట్టాలు ఇప్పించి నాలుగు దశాబ్దాల మా కల నెరవేర్చారు.. మీకు చెప్పగానే మా కాలనీకి కుళాయి వచ్చింది. కాస్త ఎక్కువ సమయం నీరిస్తే మా నీటి కష్టాలు తీరినట్టే..' రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిఠాపురం పర్యటనలో ప్రజా స్పందన ఇది. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి సమస్య చెప్పుకున్న వెంటనే పరిష్కారం అయ్యిందన్న ఆనందంలో కొందరు ఉంటే.. ఇంకొందరు తమ ఆకాంక్షలు, సమస్యలు తెలియచేసేందుకు బారులు తీరారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి పర్యటన సమాచారం తెలుసుకున్న ప్రజలు ఆయనతో స్వయంగా మాట్లాడేందుకు రోడ్ల వెంబడి బారులు తీరారు. అర్జీతో రోడ్డుపై నిలబడిన ప్రతి ఒక్కరి వద్ద ఆగి తన నియోజకవర్గ ప్రజల సమస్యలు ఆలకించారు. పరిష్కారం కోరుతూ అప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని వాకతిప్ప గ్రామ పరిధిలోని కాలనీలో తాగు నీటి సమస్య ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి వచ్చింది. ఎన్నికల ముందు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పర్యటనలో కొంత మంది మహిళలు కాలనీలోకి తీసుకువెళ్లి తమ ఇబ్బందులు తెలియపరిచారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు, ఇచ్చిన మాట నేరవేర్చుకున్నారు. ఆ కాలనీలో పైపులు వేసి కుళాయిలు ఏర్పాటు చేశారు. తమ కాలనీకి కుళాయిలు వచ్చాయన్న ఆనందాన్ని కాలనీ మహిళలు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఎదుట వ్యక్తపరచారు. అయితే అరగంట మాత్రమే నీరు వస్తోందని, ఎక్కువ సమయం నీరిస్తే తమ నీటి కష్టాలు తీరినట్టేనని తెలిపారు. ఆ కాలనీలో నీటి సరఫరా కోసం ఉద్దేశించిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం పూర్తి అయినందున, వారం రోజులలోపు ఆ కాలనీకి పూర్తి స్థాయిలో నీరు అందించే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులను ఆదేశించారు.

పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని 16 వార్డు రధాలపేటకు చెందిన మహిళలు నాలుగు దశాబ్దాల ఇళ్ల పట్టాల కల నెరవేర్చినందుకు పూల వర్షం కురిపిస్తూ ధన్యవాదాలు తెలిపారు. శాసన సభ్యునిగా తొలి పర్యటనలో ఇళ్ల పట్టాల సమస్య ఆయన దృష్టిలో పెట్టామని, వెంటనే స్పందించి పట్టాలు ఇప్పించారంటూ ఆనందం వ్యక్తం చేశారు.

కొత్తపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో బీసీ సామాజికవర్గానికి చెందిన పలువురు తమ గ్రామ పరిధిలో బీసీల కోసం కమ్యునిటీ హాల్ నిర్మించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు తమ గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తే చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు కూడా ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. పిఠాపురం 15వ వార్డు మోహన్ నగర్ వాసులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని, మున్సిపాలిటీ అధికారులు ఇచ్చే ట్యాంకర్లలో నీరు రంగు మారి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన ఆ సమస్య పరిష్కస్తానని హామీ ఇచ్చారు. శ్రీమతి రెడ్డి వరలక్ష్మి అనే మహిళ తనకు ఇంటి స్థలం కావాలని అర్జీ ఇవ్వగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తమ వీధిలో విద్యుత్ తీగలు ఇళ్ల మీదుగా వెళ్లడం వల్ల ఇబ్బందులు పడుతున్నట్టు పలువురు అర్జీలు ఇచ్చారు. వీరితోపాటు దారిపొడవునా వ్యక్తిగత సమస్యలపైనా, తమ గ్రామ సమస్యలపైనా శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అర్జీలు ఇచ్చారు.

# ఉగ్రవాదాన్ని అరికడదాం

**పహల్గాం దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ**

**నిర్వహించిన నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్**







**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ , పహల్గాంలో జరిగిన దుర్మార్గమైన ఉగ్రవాద దాడిలో 28 మంది పర్యాటకులను హతమార్చిన ఘటనను ఖండిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రామ్మోహన్ రావు కార్యకర్తలతో కలిసి ఆమదాలవలస పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జనసేన కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని వన్ వే కూడలి మీదుగా రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ ఈ ఉగ్రదాడితో యావత్తు భారతదేశంలో ఉలిక్కిపడిందని, సామాన్య ప్రజల మనుగడకు ఆందోళన కలిగిస్తుందని వాపోయారు. భిన్నత్వంలో ఏకత్వంగా చెప్పబడుతూ సర్వ మతాలను సమానంగా చూస్తున్న ఈ దేశంలో కేవలం మతవిద్వేషాలతో హిందువులనే కారణంతో అమాయకులైన వారిపై మతం పేరు అడిగి మరీ ఈ రకంగా దాడులు చేయడంతో ప్రతి ఒక్కరిని ఆందోళనకు గురి చేస్తుందని వాపోయారు. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితులలో హిందువులంతా ఏకమై ప్రతిస్పందించకపోతే భవిష్యత్తులో మరెన్నో దారుణాలను చూడాల్సి వస్తుందని అన్నారు. ఈ ఘటనపై స్పందించిన ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేయాలని అన్నారు.

## వివిధ దశలలో పెండింగ్ లో ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి



**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం,ఏప్రిల్24**
**ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం లో గృహ నిర్మాణాలు మొదలుపెట్టి వివిధ దశల్లో పెండింగ్ లో ఉన్నటువంటి ఇండ్లను త్వరగా పూర్తిచేసి అలాగే ప్రభుత్వం ఇస్తున్న అదనపు లబ్ది బీసీ, ఎస్సీలకు 50,000 ఎస్టీలకు 75 వేల రూపాయలు ఉపయోగించుకుని త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాళ్లపూడి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇళ్ల సంఖ్య 83 అలాగే మండలంలో మొత్తం మీద నిర్మాణ దశలో ఉన్న ఇండ్ల సంఖ్య 233 గా తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండలం ప్రత్యేక అధికారి వై. అమ్మాజీ, ఎంపీడీవో రమణ, ఈవో పీఆర్డి కె.వీరన్న, గృహ నిర్మాణ శాఖ ఏఈ. శ్రీనివాస్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ సుధాకర్ పాల్గొన్నారు

## పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ దామినేడులో కొవ్వొత్తులతో నిరసన






**ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** ఏప్రిల్ 22న బైసరాన్, పహల్గాంలో నిరాయుధ పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడినీ దామినేడు పదో వార్డ్ మెంబర్ రమేష్ ఖండించారు. ఈ దాడిలో మరణించిన , గాయపడిన బాధితులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తు,బాధిత కుటుంబాలకు సంఘీభావం ప్రకటిస్తూ, ఉగ్రదాడిని ఖండిస్తూ దామినేడు ఇందిరమ్మ కాలనీలో కొవ్వొత్తులతో వార్డు మెంబర్ రమేష్ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వార్డు మెంబర్ రమేష్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని చంపడం చాలామందిని గాయపరచడం దారుణమని అన్నారు. ఈ విషాదకర ఘటనను జాతి ఉన్మాదాన్ని, మతవిద్వేషాన్ని రెచ్చగొట్టడానికి వాడుకోవాలనే ప్రయత్నాలను ఖచ్చితంగా ఖండించాలని అన్నారు.ఇటువంటి సంక్లిష్ట సమయంలో, దేశవ్యాప్తంగా ప్రజలు ఐక్యంగా వుంటూ, ఈ ఘటనలను రాజకీయంగా లాభపడేందుకు ఉపయోగించుకునే విభజన శక్తుల కుట్రను ఎదిరించాలని పిలుపునిచ్చారు. ఇటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జె యూత్,వెంకటరమణ నాయక్ , శ్రీనివాసులు, రమేష్, మునిరత్నం రెడ్డి, విజయలక్ష్మి, కొండయ్య ,హేమలత, రమాదేవి, రమాదేవి ,లత, వరలక్ష్మి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి అమానుషం

**దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి**

**పహాల్గాం దాడి పిరికిపంద చర్య**

**ఉగ్రమూకలకు తగిన శిక్ష పడాలి**


**మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలి**

**వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు**



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :** కాశ్మీర్ పహాల్గం లో పర్యాటకులపై ఉగ్రదాడి కి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని శ్రీకాకుళం జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కోట గోవింద రావు డిమాండ్ చేశారు. పహాల్గాం దాడిని ప్రపంచ దేశాలు ఖండించాలని , పాకిస్తాన్ ను ఉగ్రవాద దేశంగా ప్రకటించాలన్నారు.ఉగ్రవాదుల ఏరివేతలో దేశాలన్నీ ఏకం అవ్వాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించి 28 మందిపై దాడి చేయడం దారుణమన్నారు. కాశ్మీర్ లో విహార యాత్రలకు వెళ్లిన వారిపై విచక్షణా రహితంగా దాడి చేసి అమాయకులను చంపడం బాధాకరమన్నారు.శాంతిముక భారతదేశం పై ఉగ్రదాడి చేసిన పాకిస్తాన్ ను వెలివేసేందుకు ఐక్యరాజ్య సమితి చొరవ తీసుకోవాలని కోరారు.ఉగ్రమూకల మారణ కాండలో ప్రాణాలు కోల్పోయిన మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రజా దర్బార్ లో 11 అర్జీలు



**బాపట్ల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో స్థానిక క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి 11 అర్జీలు వచ్చాయని కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.వీటిలో రెవిన్యూ 3 లోనులకు సంబంధించినవి 3,ఫిర్యాదులు 2 ,రోడ్లు కాలువల సమస్యలపై 3 అర్జీలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రజా దర్బార్ లో వచ్చిన వినతులను ఆయా శాఖలకు పంపి త్వరితగతిన పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అర్జీదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు నియోజకవర్గానికి సాగునీటిని సాధించడానికి

# సమైక్య ఉద్యమానికి సిద్ధం కావాలని జగదీష్



**గుంతకల్లు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** హంద్రీనీవా కాలువ నుండి గుంతకల్లు నియోజకవర్గం లో వ్యవసాయ భూములకు సాగునీటి నీ అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం లో రైతు కూలీ వ్యవసాయ సంఘం, రాజకీయ పార్టీలు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులు గా సిపిఐ మండల కార్యదర్శి పి. రాము రాయల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ హాజరై ఆయన మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం ను అభివృద్ధి చేయాలంటే పరిశ్రమలు అయినా ఉండాలి లేదా వ్యవసాయ భూములకు నీరైనా ఉండాలి, కానీ ఇక్కడ తాడిపత్రి మాదిరి ముడి సరుకులు లేనందువల్ల పరిశ్రమలు పెట్టడానికి అవకాశం లేదు.గుంతకల్ నియోజకవర్గానికి హంద్రీనీవా నుండి ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వడం లేదు, హంద్రీనీవా మొదటి దశలో కర్నూల్ జిల్లా లో 80 ఎకరాలకు, అనంతపురం జిల్లాలో లక్ష 18 వేల ఎకరాలకు సాగు నీటిని కేటాయించారు, హంద్రీనీవా సెకండ్ ఫేసులో, సత్యసాయి జిల్లాకు రెండు లక్షల 30 వేల ఎకరాలకు నీటిని కేటాయింపులు చేశారు. మొత్తం ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూడు లక్షల 50 వేల ఎకరాలకు ఆయకట్టు సాగునీటిని కేటాయించడం జరిగింది. మొత్తం హంద్రీనీవా నుంచి ఆరు లక్షల ఎకరాలకు ఆయకట్టు కు కృష్ణా జలాలు ఇవ్వవలసి ఉంది. అత్యంత తక్కువ వర్షపాతం ఎక్కడ వస్తుందో అక్కడ నీరు ఇవ్వాలని ఆయా మండలాల్లో మాత్రమే హంద్రీనీవా కాలువను నిర్మించడం జరిగింది.కాని గుంతకల్ నియోజకవర్గంలో పాత కొత్త చెరువు, వైటి చెరువు తప్ప గుంతకల్ కు నీటి కేటాయింపులు లేవు. ఈ రెండు చెరువులు కింద కలసి కేవలం 1500 ఎకరాలకు సాగునీరు అందుతా ఉంది. పక్క జిల్లాల్లో ఆలూరు కు 48, 986 , ఉరవకొండ కు60 వేల ఎకరాలకు, పత్తికొండకు 12000 ఎకరాలకు ఆయకట్టుకు నీటినికేటాయిం పులు ఇచ్చారు. గుంతకల్ కు మాత్రం నీటిని కేటాయింపులు ఎందుకు జరగలేదని అన్నారు. చుట్టుపక్కల నియోజకవర్గం ఇచ్చిన నీటి కేటాయింపుల్లో కనీసం 50% గుంతకల్ ఇవ్వాలి. అని ఉంది కానీ ఇవ్వలేదు, రాగులపాడు పిల్ల కాలువ పనులకు కు 40 కోట్ల కేటాయింపు చేస్తున్నామని అప్పటి జగన్ ప్రకటించినా డు. అది కార్య రూపం దాల్చలేదు. అని అన్నారు. అదే అక్కడ కేటాయింపు జరిగింటే ధోనిముక్కల , పులగట్టుపల్లి,ఇమాంపురం, నాగసముద్రం, పామిడి మండలంలో చెరువులన్నిటికీ సంపూర్ణంగా నీళ్లు వచ్చేటివి, కానీ రాలేదు ,మల్యాల నుంచి 2200 క్యూసెక్కుల్లునీరు వదిలితే జీడిపల్లికి వచ్చేసరికి 1800 క్యూసెక్కులు మాత్రమే వస్తాయి. కానీ ప్రస్తుత ప్రభుత్వం కాలువలు వెడల్పు చేసి మూడు వేల ఎనిమిది వందల యాభై క్యూసెక్కుల నీరు ప్రవహించే విధంగా కాలువను వెడల్పు చేస్తున్నారు ఇది చాలా సంతోషకరమైన విషయం. జగన్ హయంలో పదివేల క్యూసెక్కులు ఇస్తామని చెప్పడం జరిగింది ఆ నీటిని ఇచ్చింటే జీడిపల్లికి వచ్చేవి, తద్వారా రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ, విడపనకల్లుకు పుష్కలంగా నీళ్లు వచ్చేటివి, మన ప్రాంతంలో వ్యవసాయం కు నీరు తెచ్చే విధంగా గుంతకల్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసే విధంగా, అలాగే గుండాల తండా దగ్గర తూము ఏర్పాటు చేస్తే అక్కడ పల్లెలో వ్యవసాయ భూములకు, చెరువులకు , జొన్నగిరి నుంచిగుత్తి చెరువుకు నీరు చేరుతాయి అని అన్నారు, ఇలా చేయాలంటే 48 కోట్లు ఇవ్వాలని అని అన్నారు. సోలార్ హబ్ గా మార్చాలని టిడిపి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గాని,మాజీ సీఎం జగన్ గాని, ప్రతిపక్ష నాయకుడు అయినా అనంతపురం జిల్లా సత్యసాయి జిల్లాను ఆర్టికల్ కల్చర్ హబ్ అని చెబుతుంటే కొంతమంది కొత్త నాయకులు సోలార్ హబ్బుగా చేస్తామని చెప్పడం సరికాదని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సాగునీటి పోరాట కమిటీని ఏర్పాటు చేసి పల్లె పల్లెలో తిరగాలి .ఏ పార్టీకి సంబంధం లేకుండా అందర్నీ కలుపుకొని మాకు సాగు చేయడానికి నీరు కావాలని నినాదంతో సమైక్య ఉద్యమాన్ని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బి గోవిందు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి బి మహేష్, రైతు సంఘం నాయకులు మందాలప్ప, పులిగుట్టపల్లి జయ రాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రైతు కూలీ వ్యవసాయ సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, మండల నాయకులు ఉమర్ భాష, వైయస్సార్ పట్టణ అధ్యక్షుడు ఖలీల్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాము, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఏలిపోగుల ఆనంద్, ఎం ఎస్ పి నాయకులు నరసింహులు,ఎస్టీ సెల్ నియోజకవర్గ నాయకులు గోవింద నాయక్, బీసీ సెల్ నాయకులు రంగనాయకులు, కసాపురం కందుల ప్రసాద్ రెడ్డి, హనుమ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పి సి కుల్లాయప్ప, రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు బాలాంజనేయులు, బాలకృష్ణ, పెన్నయ్య, గురు స్వామి, మురళీకృష్ణ, మల్లయ్య, ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వరయ్య, సురేష్, వెంకట్ నాయక్, మల్లయ్య, ప్రసాదు, పుల్లయ్య, లింగన్న, నాగన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 139 వ మే డే ను జయప్రదం చేయండి

**కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే ఆర్ఎస్ఎస్,బిజెపి సర్కారు తెచ్చిన లేబర్ కోడ్ల రద్దుకై పోరాటాలను తీవ్రతరం చేద్దాం**



**గుంతకల్లు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** శుక్రవారం పట్టణంలోని న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో139 వ అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని బి,సురేష్ మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం కార్మికులను,రైతంగాన్ని కార్పొరేట్లకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబరు కోడ్లు, అగ్రి మార్కెటింగ్ చట్టాలు తీసుకొని వస్తున్నద ని వాటిని వ్యతిరేకిస్తూ తమ న్యాయమైన సమస్యల పై పోరాడే కార్మికుల్ని, రైతులను అణిచివేతకు గురి చేస్తున్నద ని,ప్రశ్నించే గొంతుల పైన హిందూ మతోన్మాద ఫాసిస్టు ప్రభుత్వం అమానుష చర్యల కు పాల్పడడం జరుగుతు. న్నది.ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులను బడా పెట్టు బడిదారులకు బానిసలుగా చేస్తూ లేబర్ కోడ్లు తీసుకురా వడం జరుగుతున్నది.గత కార్మిక చట్టాలను కొనసాగిం చాలనీ,ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు,స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలనీ, నియంత్రణ చేయాల్సింది గ్లోబల్ పెట్టుబడిని తప్ప గ్లోబల్ శ్రమశక్తిని కాదని తదితర డిమాండ్స్ కోసం ఉద్యమించాలని ఐ.ఎఫ్.టీ. యు జాతీయ కమిటీ పిలుపునిస్తున్నది.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చెయ్యాలి,ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలి,కనీస వేతనము నెలకు 26,000 ఇవ్వాలి , అసంఘటిత రంగ కార్మికు లందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అప్కాస్ ను రద్దు చేసి ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికులను తిరిగి దళారీల కబంధ హస్తల్లో ఇరికించేందు కు ప్రయత్నాలు చేస్తున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చర్యలను వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే కార్మికులు తమ హక్కులను కాపాడుకుంటా రని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రామాంజనే యులు,కమిటీ సభ్యులు రామ్ దాస్,నారాయణ,భాష, విశ్వనాథ్,జానయ్య,గోపి కృష్ణ,గడేకల్ రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి జనసేన కార్యాలయంలో సంతాప సభ మానవహారం...




**ఏప్రిల్ 25,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, ఈ దుశ్చర్యలో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా జనసేన పార్టీ చంద్రగిరి నియోజక వర్గ పార్టీ శ్రేణులు మానవహారం చేపట్టినారు. ఇందులో భాగంగా చంద్రగిరి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి టవర్ క్లాక్ వరకు మానవహారం చేపట్టి ,భారత్ మాతాకి జై , ఉగ్రవాదం నశించాలి అని నినాదాలు చేస్తూ ప్రజలందరూ ముక్తకంఠంతో ఉగ్రవాద చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిషోర్ ,యువకిషోర్ ,హరి ,ఇంచార్జ్ లు యువరాజ్ , మరియు నాయకులు నవీన్,రాకేష్ ,కిరణ్ ,సునీల్ ,గోవర్ధన్,నాగ ,ప్రేమ్ ,మధు ,బన్నీ,సీను,కుమార్,రంజిత్,వేలు,సాయి,వీరమహిళ ఆశా మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా134 వ సారి స్వచ్ఛంద రక్త దానం చేసిన రెడ్ డ్రాప్ రెహమాన్

**గుంతకల్లు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** మాకు పెళ్లి రోజులకు,పుట్టినరోజులకు బ్లడ్ బ్యాంక్ లే దర్గాలు, దేవాలయాలు అని రెడ్ డ్రాప్ రక్తదాన సంస్థ వ్యవస్థాపకులు రెహమాన్ అన్నారు. శుక్రవారం రెడ్ డ్రాప్ రెహమాన్ తన వివాహ దినోత్సవం సందర్భంగా గుంతకల్లు గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ నందు 134 వసారి స్వచ్ఛంద రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రెహమాన్ కు పలువురు మిత్రులు,శ్రేయోభిలాషులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.




## మలేరియా దినోత్సవం పై తుగ్గలి లో ర్యాలీ.



**ప్రజా జ్యోతి తుగ్గలి :** మండల కేంద్రమైన తుగ్గలిలో శనివారము ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమణ, పీహెచ్ఎం సరస్వతి మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని మొదటిసారిగా 2007లో ప్రపంచవ్యాప్తంగా గుర్తించారు మరియు 2008లో మొదటిసారిగా అంతర్జాతీయంగా జరుపుకున్నారు. ఏప్రిల్ 25వ తేదీని ప్రపంచ మలేరియా దినోత్సవంగా జరుపుకోవడం ఆఫ్రికా మలేరియా దినోత్సవం ద్వారా ప్రభావితమైంది, దీనిని 2001 నుండి ఆఫ్రికన్ ప్రభుత్వం ఈ తేదీన నిర్వహిస్తోంది.ప్రస్తుతం వస్తున్న సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలకోట నుండి తప్పించుకోవడానికి ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆరిశుద్ధ్య పనులను చేపట్టాలన్నారు. దోమల పెరగకుండా నీటిని నిల్వ ఉంచుకోకూడదు అన్నారు. అదేవిధంగా ఇంటిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ మహేశ్వరి, ఆరోగ్య కార్యదర్శి మహాలక్ష్మి, లాప్టిఫిషియల్ మౌలాలి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ భారీ ర్యాలీ




**బద్వేల్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడి, పశ్చిమ బెంగాల్లోని హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనగా బిజెపి మరియు ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ... బద్వేల్ పట్టణం పోరుమామిళ్ల రోడ్డులోని అమరవీరుల స్తూపం వద్ద నుండి ప్రధాన రహదారుల వెంబడి కొనసాగిన నిరసన ర్యాలీ... మరలా ఇటువంటి దాడులకు పాల్పడకుండా పాకిస్తాన్ కి గట్టిగా గుణపాఠం చెప్పి, పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలన్న హిందూ సంఘం నేతలు...ఈ ర్యాలీలో హిందూ ధర్మ రక్షా వేదిక కన్వీనర్ సి. రామకోటి రాజు, బీజేపీ బద్వేలు అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకట సుబ్బయ్య రాయల్, బిజెపి ఉపాధ్యక్షులు మద్దిశెట్టి ప్రసాద్ రాయల్, బిజెపి ప్రధాన కార్యదర్శి ముఖం. శ్రీనివాస్, విశ్వ హిందూ పరిషత్ కడప జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, %=ూా% అక్కి సంజీవ రెడ్డ, అక్కి రాజశేఖర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ బద్వేల్ మండలాధ్యక్షులు పెరుగు వెంకటయ్య, విశ్వహిందూ పరిషత్ గోపవరం అధ్యక్షులు పత్తిపాటి నరసింహులు బద్వేల్ బలిజ సేవా సంఘం అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, బద్వేలు నీటి సంఘం ఉపాధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు, బద్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు. ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆవుల వెంకట్, అంకయ్య, ఆవుల చిన్ని, తిరుమలరెడ్డి, తిరుపతి రెడ్డి, నరసింహయాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కుప్పాల నరసింహులు, చెన్న కృష్ణారెడ్డి మాడిశెట్టి ప్రసాద్, వెంగయ్య, కటారి రామయ్య, పండుగాయల రమణ, అనాల నరసింహ ప్రసాద్, రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులు, పోతురాజు కృష్ణ హిందూ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కత్తితో దాడి చేసిన వ్యక్తి అరెస్టు



**బద్వేల్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో శుక్రవారం నాడు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో అర్బన్ సీఐ రాజగోపాల్. ఎస్ఐ సత్యనారాయణ సిబ్బందితో కలిసి 23.03.2025 వ తేదీ బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్ లోని భారత్ పెట్రోల్ బంకు వద్ద కత్తి తో దాడి చేసి గాయాలు కలగజేసిన కడప టౌన్ రామాంజనేయ పురం, సుందరయ్య కాలనీ కి చెందిన గగ్గటూరు సయ్యద్ దస్తగిరి. అనే వ్యక్తిని ఈ రోజు అరెస్టు చేసి కోర్టు నందు హాజరపరచగా సదరు ముద్దాయికి 14 రోజులు రిమాండ్ విధించారు. రిమాండ్ నిమిత్తం ముద్దాయిని కడప సెంటర్ జైలుకు తరలించామన్నారు.

## మైనింగ్ ఆఫీసు మూసివేత

**మహబూబ్ నగర్ :** నాగర్ కర్నూల్ జిల్లా మైనింగ్ శాఖ కా ర్యాలయానికి అద్దె భవనం దొరకక అవస్థలు తప్పడం లేదు. గత కొద్దికాలంగా ప్రస్తుతం ఉన్న అద్దె భవనంలో కార్యాలయం ఖాళీ చేయాలని యజమానులు ఒత్తిడి తేవడంతో అధికారులు అయోమయంలో పడ్డారు. గత ప్రభుత్వం అన్ని శాఖలకు ఉమ్మడిగా జిల్లా ల్లో కలెక్టరేట్ కార్యాలయాన్ని నిర్మించినప్పటికీ ఆ కార్యాలయంలో మైనింగ్ శాఖకు భవనాన్ని కేటాయించకపోవడంతో చాలాకాలంగా మార్కెట్ యార్డ్ సమీపంలోని అదే భవనంలోనే మైనింగ్ శాఖను కొనసాగించారు. గత కొన్ని నెలలపాటు ఖాళీ చేయా లని ఒత్తిడి తెచ్చినప్పటికీ అధికారులు స్పం దించకపోవడంతో గత రెండు రోజుల క్రితం అద్దె భవనం యజమానులు కార్యాలయానికి ఇంటర్నెట్, విద్యుత్ కనెక్షన్ వంటివి తొలగించారు.కార్యాలయానికి సేవ లు అందుకునే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని ఆయా రెంట్ బిల్డింగ్ కోసం అన్వేషణ జరుగుతున్నప్పటికీ రెంట్ ధర ఎక్కువగా చెబుతుండడంతో అధికారులు అయోమయంలో పడ్డారు.

# పొదుపు మహిళల జీవనోపాధికి చర్యలు...

**పొదుపు మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా పనిచేయాలి...**

**కలెక్టర్ జె వెంకట మురళి...**







**బాపట్ల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పొదుపు మహిళల జీవనోపాధుల వృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పొదుపు మహిళల జీవనోపాధుల వృద్ధిపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగింది పొదుపు మహిళలను లక్షాధికారులను చేయడమే ఆయా శాఖల అధికారులు లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ చెప్పారు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 3.39 లక్షల మంది పొదుపు మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు వారి ఆర్థిక స్థితిగతులు మార్చేలా 59,812 మంది మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించాలని చెప్పారు ఆయా పథకాల ద్వారా రాయితీ రుణాలు పంపిణీ చేయాలన్నారు వివిధ రంగాలలో జీవనోపాధి కొరకు యూనిట్లను స్థాపించాలని సూచించారు ఆర్థికంగా ఎదగాలనే ఆసక్తి ఉన్న మహిళా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ చెప్పారు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకతతో పక్కాగా జరగాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల ఆశయాలకు తగినట్టుగా అధికారులు పనిచేయాలని సూచించారు ఒక్కొక్క మహిళకు కనీసం రూ.ఒక లక్ష నుంచి రూ.పది లక్షల వరకు రుణాలు కల్పించాలన్నారు. 16 శాఖల అధికారులు సమన్వయంతో పని చెయ్యాలని కలెక్టర్ సూచించారు పొదుపు మహిళల జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమం జయప్రదంగా సాగడానికి ఆయా నియోజకవర్గాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు పాడి గేదెలతో మహిళలు అన్నింటిలోనూ అభివృద్ధి చెందడానికి అవకాశాలుంటాయని కలెక్టర్ చెప్పారు శ్రీనిధి, ఉన్నతి పథకాల ద్వారా 12,500 పాడి గేదెల యూనిట్లు పంపిణీ చేయడానికి 125 కోట్ల రూపాయలు వెచ్చించాలని చెప్పారు . అదే మాదిరిగా మూడువేల యూనిట్లు గొర్రెలు మేకలు, 2000 యూనిట్లు బేకరీలు, కోళ్ల ఫారాలు, 287 యూనిట్లు పౌష్టికాహారాల ఉత్పత్తి కొరకు ఉద్యాన పంటలు సాగు చేసేలా చూడాలని తెలిపారు పీఎంఈజిపి కింద 125 యూనిట్లు, ఒక వెయ్యి యూనిట్లు పీఎంఎఫ్ఎంఈ యూనిట్లు, 3,250సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు సహకరించాలని కలెక్టర్ చెప్పారు పీఎం సూర్య ఘర్ పథకం కింద 25 వేల మంది మహిళల గృహాలకు రాయితీపై సౌర విద్యుత్ ఇప్పించాలన్నారు పశు దానా ఉత్పత్తి కొరకు 12,500 యూనిట్లు రాయితీపై ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలో ఉన్న 1,031 గ్రామ సంఘాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు కార్యక్రమం జయప్రదం అయ్యేలా అధికారులు నిబద్ధత పనిచేయాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, కమిటీలోని సభ్యులైన అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# శక్తి యాప్ గురించి విస్తృత అవగాహన...





**బాపట్ల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** మహిళలకు అండగా శక్తి యాప్ ఉంటుందని ఎస్.ఐ హరిబాబు తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు శక్తి బృందాలు జిల్లాలోని కళాశాలలు, కార్యాలయలు, అంగన్వాడీ కేంద్రాలు, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో మహిళలకు శక్తి యాప్ గురించి అవగాహన కల్పిస్తున్నారు శుక్రవారం బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని కె.ఎస్.ఆర్ హ్యాంలూమ్స్ నందు విధులు నిర్వహిస్తున్న మహిళలకు శక్తి యాప్ ఆవశ్యకత, అందులో నిక్షిప్తమైన సమాచారం, వినియోగించు విధానం తదితర అంశాల గురించి చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం అవగాహన కల్పించింది ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది మహిళలు పాల్గొన్నారు శక్తి టీమ్ ఎస్.ఐ హరిబాబు మాట్లాడుతూ మహిళలు అత్యవసర పరిస్థితులలో తక్షణ పోలీస్ సహాయం పొందేందుకు శక్తి యాప్ రూపొందించ బడిందని తెలిపారు శక్తి యాప్ మహిళలకు అండగా ఉంటుందన్నారు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు యాప్ లోని %ంశీం% బటన్ ప్రెస్ చేస్తే దగ్గరలోని పోలీసులు నిమిషాల వ్యవధిలో మీ చెంతకు చేరుకొని రక్షణ కల్పిస్తారన్నారు. మొబైల్ లో "శక్తి యాప్" ఉంటే రక్షణగా మీ చెంత ఎల్లప్పుడూ పోలీస్ ఉన్నట్లేనన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసేటప్పుడు శక్తి యాప్ లో 'సేఫ్ ట్రావెల్' ఆప్షన్ ను ఎంచుకుంటే చాలు, ధీమాగా, ధైర్యంగా, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చునని తెలిపారు. మహిళలు యాప్ వినియోగించుకొని ఏదైన కొత్త ప్రదేశంలో రాత్రి సమయంలో వేచి ఉండేందుకు సురక్షితమైన షెల్టర్ మొక్క సమాచారాన్ని తెలుసుకోవచ్చునని తెలిపారు. దీనిలో అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ల గురించిన సమాచారం, దగ్గరలో వుండే పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ లు, పోలీస్ అధికారి మొబైల్ నెంబర్ లు తదితర వివరాలతో పాటు ఇతర విస్తృతమైన సమాచారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల శక్తి బృందం సభ్యులు, కె.ఎస్.ఆర్ హ్యాంలూమ్స్ యాజమాన్యం, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**సూర్యాపేట :** ఎక్కడో పుట్టి...ఎక్కడో పెరిగి...ఇక్కడే కలిశాం అంటూ మరుపురాని అనుభూతులను నెమరేసుకుంటూ తమ చదివిన పాఠశాల లో చదివినప్పటి జ్ఞాపకాలు,అల్లర్లు,ఆటలు గుర్తు చేసుకుంటూ మరుపురాని తమ స్నేహ బంధాన్ని చాటుకున్న విద్యార్థులకు నూతనకల్ మండలం తాళ్ల సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికయ్యింది.. 2009-10 సంవత్సరం లో పదవ తరగతి చదివిన విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యార్థుల తో తమకు విద్యా బుద్దులు నేర్పిన గురువులు కూడా హాజరై అప్పటి చిలిపి చేష్టలు గడిపిన మధుర క్షణాలు తలుచుకుని ఒకరిని ఒకరిని అలింగనం చేసుకుని ఉత్సాహంగా గడిపారు.వారి స్నేహ బంధాన్ని మరోసారి గుర్తు చేసుకున్నారు.వివిధ రంగాల్లో ఉద్యోగ,వ్యాపార వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు అంత దాదాపు 25 సంవత్సరాల తరువాత కలవడం స్నేహమే రా జీవితం...స్నేహమే రా శాశ్వతం అంటూ ఉల్లాసంగా గడిపారు.అప్పటి చిలిపి చేష్టలు ఒకరి మీద ఒకరు జోకులు వేసుకుంటూ ఆప్యాయంగా పలకరిచుకుంటూ గడిపారు.మళ్ళీ కలుద్దాం...మనస్నేహం ఎప్పటికి ఇలానే ఉండాలి అని ప్రతి ఏడాది ఇక్కడే కలుద్దామని ముందుకు సాగారు.

## అంగట్లో సరుకుల్లా బర్త్ సర్టిఫికేట్లు.. రూ.15 వేలు

**హైదరాబాద్ :** దేశంలో ఉగ్రదాడి అలజడి రేపిన సమయంలో తెలంగాణలోని కొందరు ఉద్యోగుల తీరు ఆందోళన కలిగిస్తోంది. కొందరు ఉద్యోగులు డబ్బు కోసం ఎంతకైనా తెగించి అంగట్లో సరుకుల్లా ఎవరికైనా బర్త్ సర్టిఫికేట్లు జారీ చేసే స్థాయికి దిగజారడం దేశ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తుంది. ప్రభుత్వ యంత్రాంగంలోని కొందరు వ్యక్తులు స్వార్థపూరితంగా వ్యవహరించడం వల్ల దేశ భద్రత ప్రమాదంలో పడుతోంది. వ్యవస్థలోని అవినీతిని, బాధ్యతారాహిత్యాన్ని కూడా తెలియజేస్తున్నాయి.దేశంలో అక్రమం గా ప్రవేశించిన ఇద్దరు బంగ్లాదేశీయులకు నకిలీ బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డులు జారీ చేసి వారు పాస్‌పోర్ట్ పొందేలా చేసిన ఘటనలో హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నార్సింగి మున్సిపాలిటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి జి.సుధీర్ కుమార్ , మహ్మద్ ముఖీబ్, టి.సాయి కిరణ్, జి.రంజనీకాంత్ , బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ హసిబుల్, రోహన్ షాలను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ప్రధాన నిందితుడు హసిబుల్ ఢాకా నుంచి నాలుగేళ్ల క్రితం రూ.25 వేలు చెల్లించి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించాడు. కోల్‌కతాలో జోవన్ చౌదరి అనే నకిలీ పేరుతో ఆధార్ కార్డు పొందాడు. అక్కడ కరాటే కోచ్‌గా పనిచేస్తూ.. 2023లో మలక్‌పేట్‌కు చెందిన జయాచౌదరితో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం పెంచుకున్నాడు. తాను కోల్‌కతా పౌరుడినంటూ నమ్మించి ఆమెను వివాహం చేసుకున్నాడు.మలక్‌పేట్‌లో నివాసం ఉంటున్న హసిబుల్.. నార్సింగి మున్సిపాలిటీ ఉద్యోగి సుధీర్‌కు రూ.15,000 లంచం ఇచ్చి నకిలీ జనన ధ్రువీకరణ పత్రం సేకరించాడు. తరువాత ఓటరు కార్డు కూడా పొందాడు. ఇదే మార్గంలో బంగ్లాదేశ్‌కే చెందిన రోహన్ షాకూ నకిలీ బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు ఇప్పించాడు. వీరిద్దరూ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేయగా.. అనుమానాస్పదంగా ఉండటంతో టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగింది.

## ఘనంగా చింతాడ వారి షష్ఠి పూర్తి మహోత్సవం

**– ముఖ్య.అతిథిగా పాల్గొన్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**





**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో కొత్త కోట వారి వీధి నివసిస్తున్న చింతాడ పూర్ణచంద్రరావు విజయలక్ష్మి దంపతులు షష్టిపూర్తి మహోత్సవాన్ని ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలతో వేద పండితులు బంకుపల్లి దుర్గా శ్రీనివాసరావు శర్మ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం లో రెండు రోజులు వేడుకగా జరిపించారు. కుమారులు చింతాడ హేమ కుమార్ పూర్ణ , చిన్న కుమారుడు చింతాడ వరుణ్ కుమార్ నాగమణి , కుమార్తె కూర్మాణ భారతి అనిల్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ స్పీకర్ , శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారం ముఖ్య అతిథిగా పాల్గొని షష్ఠి పూర్తి చేసుకుంటున్న దంపతులను ఆశీర్వదించారు.

## పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర వాదం నశించాలి...

## మేధ శ్రీనివాసరావు...



**బాపట్ల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పెహల్ గ్రామ్ లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా శుక్రవారం నాడు బాపట్ల జమ్ములపాలెం ఫ్లైఓవర్ దగ్గర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా నాయకులు ఇతర లౌకిక ప్రజాస్వామ్యవాదులు అందరు కలిసి కొవ్వొత్తులు వెలిగించి తమ నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకుడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశము చాలా ప్రశాంతమైన దేశము భిన్నత్వంలో ఏకత్వం లక్షణాలతో బహుళ జాతులు మతాలు, భాషలు సంస్కృతులు కలిగినప్పటికీ అంతర్లీనంగా మేమంతా భారతీయులం అనే ఆత్మీయ భావన తో విరాజిల్లుతున్న దేశం .ఈమధ్య కొంతమంది మత ముసుగులో తమ రాజకీయ అవసరాల కోసం విద్వేషాలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మధ్య వైషమ్యాలు ర గిలించే విధంగా ప్రవర్తిస్తున్నారు ప్రజలు జాగరుకాతతో దీని గురించి ఆలోచించి భవిష్యత్ తరాలు నష్టపోకుండా ఉండేవిధంగా ఆ మత ముసుగులో ఉన్న విద్రోహ శక్తులను తరిమి కొట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ప్రజలు గమనిస్తే ఎన్నికలు లేదా ఇతర ముఖ్యమైన విశేష సందర్భాల్లో మాత్రమే ఇటువంటి విద్రోహాలు జరగటం గమనించాలి భారతదేశము శాంతికాముక దేశం భారతీయులు శాంతి ప్రియులు ఎట్టి పరిస్థితుల్లో ప్రపంచానికి భారతదేశము తమ ఔన్నత్యాన్ని తెలియజేస్తూ సంఘ విద్రోహ శక్తులను తరిమి కొట్టాలి అమెరికా ద్వంద్వ వైఖరితో మరియు పాకిస్తాన్ ప్రభుత్వము తన స్వార్థం కోసం ఈ విధమైన చర్యలకు పాల్పడుతుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ విలియం బూత్ కళాశాల ప్రిన్సిపల్ ప్రజాస్వామ్య లౌకికవాదులు ఖ లిలు ద్దీన్ మేక తోటి శరత్ ఐజాక్ ప్రవీణ్ ఎల్ఐసి ప్రసాదరావు గొర్ల ఏడుకొండలు షేక్ ఇలియాస్ బోయిన సూరి బాబు వడ్లమూడి వెంకట భాస్కరరావు ఎర్రాకుల వాసు దర్శి భాస్కరరావు కొమ్మన బోయిన ఫణికుమార్ మైనారిటీ సోదరులు నాయకులు పాల్గొన్నారు

## వక్ఫ్ సవరణ చట్టం పై అవగాహన సమావేశం...



**కాకినాడ ఏప్రిల్ 25: (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సూచనలు మేరకు వక్ఫ్ సవరణ చట్టం ప్రజా అవగాహన కరపత్రాలు పంపిణీ చేసి,స్థానిక ముస్లిం సోదరుల వీధిలో ముస్లిం పెద్దలు,మహిళలతో వీధి సమావేశం నిర్వహించి ,వక్ఫ్ సవరణ చట్టం 2025 లో అంశాలు,ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ చట్టం ప్రజా అవగాహన ప్రోగ్రామ్ జిల్లా కో కన్వీనర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పేద బడుగు బలహీనవర్గ ముస్లింలు, ముస్లిం మహిళలు, ముస్లిం యువతకి జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయడానికే వక్ఫ్ చట్టం 2025 ప్రధాని మోడీ తీసుకురావటం జరిగిందని, వక్ఫ్ ఆస్తుల ద్వారా వచ్చే సంపదని పేద ముస్లింల యొక్క వైద్యానికి, విద్యకి, ముస్లిం వితంతువులు యొక్క పోషణకి ,ముస్లిం యువతకి ఉపాధి కలిగే విధంగా చట్టాన్ని రూపొందించారని శ్రీనివాస్ అన్నారు.కన్వీనర్ సింగిలీదేవి సత్తిరాజు మాట్లాడుతూ దశాబ్దాలుగా వాళ్లకి అన్యాయం చేసి కొంతమంది దాన్ని వారి స్వప్రయోజనాలకి వాడుకున్నారని ఈ దోపిడీనీ ఈ చట్టం అరికడుతుందని, నిరుపేద ముస్లింలను ఆదుకుంటుందని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర వక్ఫ్ బోర్డులలో ఇకపై తప్పనిసరిగా ఇద్దరు ముస్లిం మహిళలకు చోటు దక్కుతుందని ,వక్ఫ్ చట్టం 2025 పై అన్ని వర్గాల ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కలిగించి ,అపోహలు తొలగిస్తామని మండల పూర్వ అధ్యక్షులు కంద వీరాస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో దేవర రామకృష్ణ, నక్క శ్రీను,తేజోమూర్తుల ఉషారాణి, సిద్ధపరెడ్డి చంద్రరావు,ముస్లిం సోదరులు,మహిళలు పాల్గొన్నారు.

# బిజినెస్

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు..

## లక్షల కోట్లు ఆవిరి..



కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో భారత మార్కెట్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి . అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు ఉండటంతో లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్ తర్వాత దాదాపు 950 పాయింట్లు నష్టపోయి ప్రస్తుతం 79,000 మార్కు కంటే దిగువన ట్రేడవుతోంది. మరోవైపు నిఫ్టీ 24,000 పాయింట్ల కంటే దిగువకు పడిపోయింది. దేశంలోని మూడవ అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన యాక్సిస్ బ్యాంక్ మార్చి త్రైమాసికంలో అంతగా ఆకట్టుకోలేకపోయింది. త్రైమాసిక లాభం గతేడాది ఇదే కాలంలో రూ.7,130 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.7,117 కోట్లకు తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయి. బ్యాంక్ షేర్లు 4.65% పడిపోవడం మదుపర్లను కలవరపెడుతోంది. యాక్సిస్ బ్యాంక్‌తో పాటు, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా ఇవాళ భారీ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. టీసీఎస్, ఇన్ఫోసిస్, రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్, హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ లాభాల్లో ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ మధ్య ఏర్పడిన ఉద్రిక్తతలు ఏ పరిస్థితులకు దారితీస్తాయోనని పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు ఆసియా మార్కెట్లు సహా ప్రపంచ మార్కెట్లు సానుకూల సంకేతాలు అందిస్తున్నాయి. దక్షిణ కొరియా కోస్పి ఇండెక్స్, టోక్యో నిక్కీ 225, హాంకాంగ్ హ్యాంగ్ సెంగ్, షాంఘై ఉూజు కాంపోజిట్ అన్నీ గ్రీన్‌లో ఉన్నాయి. అమెరికా ఈక్విటీలలో కూడా ఇలాంటి ధోరణులు కనిపించాయి. నిన్న సాయంత్రం నాస్‌డాక్ కాంపోజిట్ 2.74 శాతం లాభపడింది. ఎస్‌డ పి 500 2 శాతం పైగా పెరిగింది, డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 1.23 శాతం పెరిగింది.

## టెక్ మహీంద్రా లాభం జూమ్

మార్చి 31తో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం (క్యూ4)లో టెక్ మహీంద్రా ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 76.5 శాతం వృద్ధి చెంది రూ.1,166.7 కోట్లకు పెరిగింది. ఆదాయం 4 శాతం పెరిగి రూ.13,384 కోట్లుగా నమోదైంది. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)తో పోలిస్తే మాత్రం కంపెనీ లాభంలో 19 శాతం, ఆదాయంలో కేవలం 1 శాతం వృద్ధి నమోదైంది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి టెక్ మహీంద్రా నికర లాభం 80 శాతం వృద్ధితో రూ.4,252 కోట్లకు, ఆదాయం 2 శాతం పెరుగుదలతో రూ.52,988 కోట్లకు చేరుకుంది. ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉండ టంతో గడిచిన ఆర్థిక సంవత్సరానికి గాను వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.30 తుది డివిడెండ్ చెల్లించనున్నట్లు తెలిపింది. క్యూ4లో కంపెనీ 79.8 కోట్ల డాలర్ల (సుమారు రూ.6,800 కోట్లు) విలువైన కొత్త ఆర్డర్లను దక్కించుకుంది. ఏడాది క్రితం ఇదే కాలానికి లభించిన ఆర్డర్లతో పోలిస్తే 60 శాతం అధికమిది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి లభించిన కొత్త డీల్స్ విలువ 270 కోట్ల డాలర్లు (దాదాపు రూ.23,000 కోట్లు)గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 42 శాతం ఎక్కువ. క్యూ3తో పోలిస్తే క్యూ4లో సంస్థ ఉద్యోగుల సంఖ్య 1,757 మేర తగ్గింది. పూర్తి ఆర్థిక సంవత్సరంలో 3,276 మంది తగ్గారు. దాంతో, ఈ మార్చి 31 నాటికి టెక్ మహీంద్రాలో పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య 1,48,731కి జారుకుంది. కాగా, మార్చి త్రైమాసికంలో కంపెనీ ఉద్యోగుల వలసల (అట్రిషన్) రేటు 11.8 శాతంగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ప్రాంగణ నియామకాల ద్వారా 6,000 మంది ఫ్రెషర్లను చేర్చుకోవాలన్న లక్ష్యాన్ని మించి 6,100 నియామకాలు చేపట్టినట్లు కంపెనీ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-26) క్యాంపస్ హైరింగ్ లక్ష్యాన్ని వెల్లడించేందుకు కంపెనీ నిరాకరించింది. ట్రంప్ సుంకాలతో అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి పెరిగిన నేపథ్యంలో ఐటీ సేవలకు డిమాండ్ మందగించడం ఇందుకు కారణంగా పేర్కొంది.

# మరోసారి పెరిగిన బంగారం ధరలు..



దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. మంగళవారం బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరుకుని లక్ష రూపాయలు దాటాయి. ఆ తర్వాత బుధవారం బంగారం ధరలో పెద్ద తగ్గుదల కనిపించింది. ఇప్పుడు ధరలో తగ్గుదల ఉంటుందని అనిపించింది. కానీ అలాంటిలేమి జరగలేదు. గురువారం బంగారం ధరలో పెరుగుదల కనిపించింది. దీనికి ప్రధాన కారణం డాలర్ ఇండెక్స్ పతనమని భావిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డాలర్ ఇండెక్స్ పతనం ప్రభావం రాబోయే రోజుల్లో కనిపిస్తుంది. అలాగే బంగారం ధర కొత్త రికార్డు స్థాయికి చేరుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర ఎంత పెరిగిందో, ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధరలు 200 రూపాయలు పెరిగి 10 గ్రాములకు 99,400 రూపాయలకు చేరుకున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర బుధవారం చారిత్రాత్మకమైన రూ.1 లక్ష స్థాయి నుండి యు-టర్న్ తీసుకుని 10 గ్రాములకు రూ.2,400 తగ్గి రూ.99,200కి చేరుకుంది. అదే సమయంలో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర కూడా 10 గ్రాములకు రూ.200 పెరిగి రూ.98,900కి చేరుకుంది. మునుపటి ముగింపు ధర 10 గ్రాములకు రూ.98,700గా ఉంది. ఇదిలా ఉండగా, గురువారం వెండి ధరలు కిలోకు రూ.700 పెరిగి రూ.99,900కి చేరుకున్నాయి. మునుపటి ముగింపు ధరలో వెండి కిలోకు రూ.99,200 వద్ద ముగిసింది. బంగారం ధర ఎందుకు పెరిగింది?: అమెరికా, చైనా మధ్య ప్రస్తుతం నెలకొన్న వాణిజ్య ప్రతిష్టంభన కొంతకాలం కొనసాగవచ్చని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ బుధవారం అన్నారు. ఇది కాకుండా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రాబోయే రెండు, మూడు వారాల్లో చైనాకు కొత్త సుంకాల రేట్లు అందుకోవచ్చని సూచించారు. సాంకేతిక దిద్దుబాటు కారణంగా బంగారం ధర ఆల్ టైమ్ గరిష్ట స్థాయిల నుండి పడిపోయిన తర్వాత ట్రంప్, బెసెంట్ వ్యాఖ్యలు సురక్షితమైన ఆస్తిగా బులియన్ డిమాండ్‌ను పునరుద్ధరించడానికి సహాయపడ్డాయని కమోడిటీ మార్కెట్ నిపుణులు అంటున్నారు. స్వల్పకాలిక తగ్గుదల తర్వాత బంగారం ధరలు పెరిగాయని, లాభాల బుకింగ్ కారణంగా బంగారం రికార్డు స్థాయికి చేరుకుందని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సిఇఒ చింతన్ మెహతా అన్నారు. ట్రంప్ తాజా ప్రకటన అమెరికా ఆర్థిక పరిస్థితి గురించి అనిశ్చితిని సృష్టించింది. ఇది సురక్షితమైన పెట్టుబడిగా బంగారానికి డిమాండ్‌ను పెంచింది.

# ఇకపై అమెరికా మార్కెట్‌లో విక్రయించే ఐఫోన్‌ల తయారీ భారత్‌లోనే..!



%ూజూజూశ్రీవ% : అమెరికా చైనా దేశాల మధ్య టారిఫ్‌ల యుద్ధం మరింత ముదురుతోంది. ఈ నేపథ్యంలో ఈ టారిఫ్‌ల నుంచి తప్పించుకునేందుకు దిగ్గజ సంస్థ యాపిల్ ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతోంది. ఇందులో భాగంగానే అమెరికా మార్కెట్లో విక్రయించే ఐఫోన్ల తయారీకి సంబంధించిన పూర్తి అసెంబ్లీని భారత్‌కు తరలించాలని కంపెనీ యోచిస్తోంది. వచ్చే ఏడాది సాధ్యమైనంత తొందరగానే అమెరికా ఫోన్‌లకు సంబంధించిన యాపిల్ ఐఫోన్ అసెంబ్లీ భారత్‌కు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని పలు ఆంగ్ల మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. 2026 నాటికి అమెరికా మార్కెట్ కోసం తయారు చేసే ఐఫోన్ల తయారీ ప్రక్రియ మొత్తం భారత్ కేంద్రంగానే జరిగేలా యాపిల్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మీడియా రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఇప్పటివరకు అమెరికా వెలుపల తయారు చేస్తున్న ఐఫోన్లలో భారత్ వాటా 14 శాతం కాగా, దాదాపు 80 శాతం ఐఫోన్‌లు చైనాలోనే తయారవుతున్నాయి. ఇప్పుడు సుంకాల నేపథ్యంలో యాపిల్‌పై అదనపు భారం పడనుంది. చైనా నుంచి అమెరికాకు దిగుమతి చేసుకుంటే 145% పన్ను కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఫలితంగా చైనా, భారత్‌లలో తయారయ్యే ఐఫోన్ల ధరల మధ్య అమెరికా మార్కెట్‌లో భారీ వ్యత్యాసం ఉండనుంది. చైనాతో పోలిస్తే భారత్‌లో తయారయ్యే ఐఫోన్‌ల ధరలు తక్కువగా ఉండనున్నాయి. ఈ క్రమంలోనే ఐఫోన్‌ల తయారీని భారత్‌కు మార్చాలని యాపిల్ కంపెనీ యోచిస్తోంది. అదే జరిగితే అమెరికా మార్కెట్‌లో ఇక నుంచి 'మేక్ ఇన్ ఇండియా' ఐఫోన్లే కనిపించనున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తొలిసారి ఎన్నికైనప్పుడే చైనాతో వాణిజ్య విరోధం మొదలైంది. దాంతో చైనా కాకుండా బలమైన ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా మరో దేశాన్ని ఎంచుకోవాలని యాపిల్ సహా పలు బహుళజాతి సంస్థలు భావించాయి. అదే సమయంలో స్మార్ట్‌ఫోన్లపై తయారీ ఆధారిత ప్రోత్సాహకాలు కల్పిస్తామని 2020లో భారత ప్రభుత్వం ప్రకటించింది. దాంతో యాపిల్ కంపెనీ మన దేశంలో ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను ప్రారంభించింది. గత ఆర్థిక సంవత్సరంలో యాపిల్ కంపెనీ 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను భారత్‌లో తయారు చేసింది.

# ఆర్సీబీని గెలుపు వెనుక అసలు హీరో



ఐపీఎల్ 2025లో సొంత మైదానంలో వరుస ఓటములకు ఆర్సీబీ బ్రేక్ వేసింది. ఈ సీజన్‌లో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో వరుసగా మూడు మ్యాచ్‌లో ఓడిపోయిన ఆర్సీబీ.. గురువారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సూపర్ విక్టరీ సాధించింది. చివరి రెండు ఓవర్లలో 18 పరుగుల డిఫెండ్ చేసుకొని ఔరా అనిపించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి సూపర్ స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ అద్భుతమైన స్టార్ట్ అందించాడు. మొత్తంగా 42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సులతో 70 పరుగులు చేసి అదరగొట్టాడు. కోహ్లీతో పాటు దేవదత్ పడిక్కల్ 27 బంతుల్లోనే 4 ఫోర్లు, 3 సిక్సులతో 50 పరుగులు చేసి దుమ్మురేపాడు. టిమ్ డేవిడ్ 23, జితేష్ శర్మ 10 బంతుల్లో 20 రన్స్ చేసి మంచి ఫినిష్ ఇచ్చారు. దీంతో ఆర్సీబీ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగుల భారీ స్కోర్ చేసింది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ ఈ సీజన్‌లో తొలిసారి 200 ప్లస్ స్కోర్ చేసింది. ఇంత పెద్ద స్కోర్‌ను కాపాడుకోవడంలో ఆర్సీబీ బౌలర్లు ఆరంభంలో తడబడినా.. కృనాల్ పాండ్యా, జోష్ హేజల్‌వుడ్ సూపర్ బౌలింగ్‌తో రాజస్థాన్ చేతుల్లోంచి మ్యాచ్‌ను లాక్కున్నారు. ఈ మ్యాచ్ విజయంలో విరాట్ కోహ్లీ, హేజల్‌వుడ్, కృనాల్ పాండ్యా పాత్ర చాలా ఉంది. కానీ, రాజస్థాన్ ఆల్‌మోస్ట్ గెలిచేసింది అనే మూమెంట్‌లో వికెట్ కీపర్ జితేష్ శర్మ తీసుకున్న ఓ రివ్యూ మ్యాచ్‌ను ఆర్సీబీ వైపు తిప్పేసింది. 34 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులతో 47 పరుగులు చేసి.. మ్యాచ్‌ను ఈజీగా ఫినిష్ చేసేలా కనిపించాడు ఆర్ఆర్ బ్యాటర్ ధృవ్ జురెల్. భువనేశ్వర్ కుమార్ వేసిన ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో ఏకంగా 22 పరుగులు వచ్చాయి. ఆ ఓవర్‌లో జురెల్ ఓ సిక్స్, రెండు ఫోర్లు బాదేసి.. మ్యాచ్‌ను రాజస్థాన్‌దే అని డిసైడ్ చేశాడు. అతని కొట్టుడు చూసి.. ఆర్సీబీ ఆటగాళ్ల ముఖాలు మాడిపోయాయి, భుజాలు జారిపోయాయి.. హోం గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ కూడా పోయినట్టే అని అంతా అనుకున్నారు. ఆర్సీబీ అభిమానులతో నిండిపోయిన ఎర్ర సముద్రంలా మారిన చిన్నస్వామి స్టేడియంలో నిశ్శబ్ద భూతం ఆవహించింది. అలాంటి టైమ్‌లో హేజల్‌వుడ్ ఇన్నింగ్స్ 19వ ఓవర్ మూడో బంతిని వైడ్ ఆఫ్ ది ఆఫ్ స్టంప్ యార్కర్‌గా వేశాడు. ఆ బాల్‌ను అస్సలు ఎక్స్‌పెక్ట్ చేయని జురెల్.. ఆ బాల్‌కు షాట్ ఆడలేకపోయాడు. బాల్ వెళ్లి కీపర్ జితేష్ చేతుల్లో పడింది. హమ్మయ్య డాట్ బాల్ అనుకొని.. అంతా ఊపిరి పీల్చుకున్నారు. హేజల్‌వుడ్ కూడా నెక్ట్స్ బాల్ వేసేందుకు వెనక్కి వెళ్తున్నాడు. కానీ, కీపర్ జితేష్ మాత్రం క్యాచ్ అవుట్ అంటూ అప్పీల్ చేశాడు. వీడికేమైనా పిచ్చా.. ఒక వేళ బాల్ బ్యాట్‌కు తాకినా.. గ్రౌండ్‌పై పడి ఉంటుందని ఫ్యాన్స్ అనుకున్నారు. జితేష్ అప్పీల్‌ను ఆర్సీబీ ఆటగాళ్లు కూడా సీరియస్‌గా తీసుకోలేదు. అయినా కూడా జితేష్ కెప్టెన్ రజత్ పాటిదార్‌ను ఒప్పించి రివ్యూ తీసుకునేలా చేశాడు. సరే మ్యాచ్ చివరి కి వచ్చేసింది ఎలాగో గెలిచేలా కూడా లేరు, ఉన్న రివ్యూను వేస్ట్ ఎందుకు చేయడం అంటూ తీసుకుంటున్నారులే.. అని అంతా అనుకున్నారు.కానీ, రీప్లే చూస్తే.. అందరి మైండ్ బ్లాంక్ అయిపోయింది. ఒక్కసారిగా చిన్నస్వామి స్టేడియం హోరెత్తిపోయింది. ఆ దెబ్బకు విరాట్ కోహ్లీ కూడా చెవులు మూసుకున్నాడు. ఎందుకంటే.. బాల్ స్టప్ పడిన తర్వాత బ్యాట్‌కు తాకి వికెట్ కీపర్ చేతుల్లో సేఫ్‌గా పడింది. థర్డ్ అంపైర్ అవుట్ ప్రకటించాడు అంతే.. ఆర్సీబీ జట్టులో తెలియని ఎనర్జీ వచ్చేసింది. ఆ నెక్ట్స్ బాల్‌కు ఆర్చర్ అవుట్. మ్యాచ్ ఒక్కసారిగా ఆర్సీబీ చేతుల్లోకి వచ్చేసింది. జితేష్ శర్మ ఆ రివ్యూ తీసుకోవడానికి బలవంతం చేసి ఉండకపోతే.. కచ్చితంగా ఆర్సీబీ రివ్యూ తీసుకొనేది కాదు, అంపైర్, బౌలర్, కెప్టెన్, మిగిలిన ప్లేయర్లు ఎవరూ కూడా బ్యాట్ ఎడ్జ్ తీసుకుందని అనుకోలేదు. కానీ, జితేష్ ఒక్కడే బలంగా నమ్మాడు.. రిజల్ట్ సాధించాడు. మ్యాచ్ ఆల్‌మోస్ట్ వన్‌సైడ్ అయిన తర్వాత పడిన ఆ వికెట్ ఆర్సీబీకి విజయాన్ని అందించింది. సో.. జితేష్ శర్మ ఇజ్ ది రియల్ హీరో.

# పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్ ఆడబోము

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బిసిసిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులోనూ పాకిస్తాన్ క్రికెట్ జట్టుతో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడబోమని ప్రకటించింది. పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో బిసిసిఐ గురువారం కీలక ప్రకటన విడుదల చేసింది. బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. రాజీవ్ శుక్లా మాట్లాడుతూ.. పాకిస్తాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడే అంశం గురించి సమీప భవిష్యత్తులో కనీసం చర్చ కూడా ఉండదు. అయితే, ఐసిసి ఈవెంట్లలో మాత్రం నిబంధనలకు అనుగుణంగా పాకిస్తాన్‌తో భారత్ మ్యాచ్‌లు ఆడుతుంది" అని తెలిపారు. ఇక దేవజిత్ సైకియా స్పందిస్తూ.. బిసిసిఐ తరఫున ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నాం అని పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఐపిఎల్-2025లో భాగంగా బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్-ముంబయి ఇండియన్స్ మధ్య మ్యాచ్ సందర్భంగా బీసీసీఐ బాధితులకు నివాళి అర్పించింది.


# స్పోర్ట్స్

## అరుదైన రికార్డులో చేరనున్న చెన్నై సారథి..



ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో అత్యుత్తమ ఆటగాళ్లు ఉన్నారు. ప్రస్తుత చెన్నై కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఐపీఎల్‌లో పాల్గొన్న అతి పెద్ద వయస్సు గల ఆటగాడిగా నిలిచాడు. ఎంఎస్ ధోని కెప్టెన్సీలో చెన్నై 5 సార్లు ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుంది. 2024 సీజన్‌కు ముందు ఎంఎస్ ధోని చెన్నై కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. నేడు చెపాక్‌లో ఐపీఎల్ సీజన్ 18 వ సీజన్‌లో భాగంగా 43వ మ్యాచ్ జరగనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తపలడనుంది. ప్రస్తుత చెన్నై కెప్టెన్ ధోని సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే టీ20లో భారీ చరిత్రను సృష్టించనున్నాడు. ధోని నేడు తన 400వ టీ20 మ్యాచ్ ఆడనున్నాడు. ధోని టీ20 కెరీర్ గురించి మాట్లాడితే, 399 మ్యాచ్‌ల్లో 350 ఇన్నింగ్స్‌ల్లో 7566 పరుగులు చేశాడు. ఈ పరుగులు 38.02 సగటు, 135.90 స్ట్రైక్ రేట్‌తో సాధించాడు. ఇందులో 28 హాఫ్ సెంచరీలు కూడా చేశాడు. ధోని మొత్తం 98 3అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో అతను 126.13 స్ట్రైక్ రేట్‌తో 1617 పరుగులు చేశాడు. ఇందులో 2 అర్థ సెంచరీలు ఉన్నాయి. ధోని ఐపీఎల్‌లో 272 మ్యాచ్‌లు ఆడాడు. 137.87 స్ట్రైక్ రేట్‌తో 5377 పరుగులు చేశాడు. ఇక దేశీయ క్రికెట్‌లో జారండ్ తరపున మొత్తం 24 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఛాంపియన్స్ లీగ్‌లో చెన్నై తరపున 449 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో 400 మ్యాచ్‌లు ఆడిన నాలుగో భారత ఆటగాడిగా ధోనీ నిలిచాడు. దీనికి ముందు, రోహిత్ 456 మ్యాచ్‌లు ఆడి 12058 పరుగులు చేశాడు. దీంతో టీ20లో అత్యధికంగా ఆడిన భారత ఆటగాడిగా నిలిచాడు. 412 మ్యాచ్‌ల్లో 7537 పరుగులు చేసిన దినేష్ కార్తీక్ రెండవ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ 412 మ్యాచ్‌లతో మూడో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ 408 మ్యాచ్‌ల్లో 13278 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ చెన్నై, హైదరాబాద్ జట్లకు డూ ఆర్ డై పరిస్థితిలా మారింది. ఐపీఎల్ 2025 సీజన్ రెండు జట్లకు షాక్ లాంటిదే. 8 మ్యాచ్‌ల్లో 2 విజయాలతో చెన్నై పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. హైదరాబాద్ తొమ్మిదవ స్థానంలో ఉంది. ఇప్పుడు రెండు జట్లు సీజన్‌లోని మిగిలిన భాగంలో తిరిగి పునరాగమనం చేయాలని ఆసక్తిగా ఉన్నాయి.

# స్విమ్మింగ్ పూల్‌లో చిల్ అవుతూ అందాలతో కిర్రెక్కిస్తున్న సుప్రీతా నాయుడు



# అల్లు అర్జున్- అట్లీ మూవీలో హీరోయిన్ ఫిక్స్.. భలే ఛాన్స్ కొట్టేసిందిగా..!

అల్లు అర్జున్ సినిమాలంటే జనాలలో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బన్నీ నటించిన పుష్ప2 చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్ కొట్టింది. ఈ చిత్రం ఏకంగా రూ.1800కోట్లు వసూలు చేసింది. దాదాపు -బాహుబలి 2- రికార్డులను బ్రేక్ చేసింది. క్రియేటివ్ జీనియస్ సుకుమార్‌తో కలిసి సంచలనాలకి తెర లేపిన బన్నీ ఇప్పుడు మరో భారీ సినిమాతో రాబోతున్నారు. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్‌గా, ఇండియాలో ఇప్పటి వరకు రాని జోనర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. మూవీకి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇటీవల ముంబై బాంద్రాలోని మోహబూబా స్టూడియోస్ లో అల్లు అర్జున్ లుక్ టెస్ట్, కాన్సెప్ట్ ఫొటో షూట్ జరిగినట్లు సమాచారం. బన్నీ పాత్ర కోసం డైరెక్టర్ అట్లీ డిఫరెంట్ లుక్స్ ట్రై చేస్తున్నట్టు తెలుస్తుంది. రగ్గడ్ నుంచి స్టైలిష్ వరకు ఇలా చాలా ట్రై చేసిన అట్లీ చిత్రంలో అల్లు అర్జున్ ని ఓ భిన్నమైన ఇమేజ్ తో పరిచయం చేయాలని అనుకుంటున్నారట అట్లీ. అంతా అనుకున్నట్లు జరిగితే జూన్ చివరి వరకు చిత్రీకరణ ప్రారంభం కానుందని తెలుస్తుంది. సినిమా తారాగణానికి సంబంధించిన విషయాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మిస్తోంది. ఇందులో కథానాయికగా మృణాల్ ఠాకూర్‌ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది. ఇటీవల కథని మృణాల్‌కి చెప్పగా, ఆమె ఓకే చెప్పినట్టు సమాచారం. మృణాల్ బన్నీ పక్కన బాగుంటుందని, వారి జోడి చూడముచ్చటగా ఉంటుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ చిత్రంలో మృణాల్‌తో పాటు దీపికా పదుకొణే, జాన్వీ కపూర్ కూడా నటించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. వీటిపై అయితే క్లారిటీ రావలసి ఉంది. టైమ్ ట్రావెల్, సూపర్ హీరోలను తలపించేలా ఈ మూవీ ఉంటుందని తెలుస్తుంది. ఏది ఏమైన ఈ సినిమాతో బన్నీ హాలీవుడ్ రేంజ్‌కి కూడా చేరుకుంటాడని సమాచారం.



# నాని కోసం పాడిన అనిరుధ్.. ఫ్రీగానే!

నాని హీరోగా చేసిన లేటెస్ట్ మూవీ హిట్ 3 మే 1న పాన్ ఇండియా వైడ్ థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ముంబయి, కేరళ అంటూ నాని తెగ తిరిగేస్తున్నాడు. మరోవైపు ఇన్వెస్టిగేషన్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన ఈ సినిమా నుంచి ఇప్పుడో పాట రిలీజ్ చేశారు. దీన్ని అనిరుధ్ పాడటం విశేషం. హిట్ 3 మూవీ నుంచి ఇదివరకే ప్రేమ వెల్లువ, అభీ బార్ అర్జున్ సర్కార్ అనే పాటలు రిలీజయ్యాయి. ఇప్పుడు 'తను..' అంటే సాగే గీతాన్ని రిలీజ్ చేశారు. ఇందులో పోలీస్ స్టేషన్ లో ఉన్న నాని.. హీరోయిన్ కోసం పాడే సాంగ్ ఇదని అనిపిస్తుంది. దీన్ని మిక్కీ జే మేయర్ కంపోజ్ చేయగా.. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పాడాడు. స్వతహాగా సినిమాలకు కంపోజ్ చేసే అనిరుధ్.. కోట్లకు కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటాడు. కానీ పాడటానికి మాత్రం రూపాయి కూడా తీసుకోడు. గతంలో అతడే ఈ విషయం చెప్పాడు. ఇప్పుడు కూడా నాని కోసమే అనిరుధ్ ఈ పాట పాడినట్లు అనిపిస్తుంది. గతంలో నాని 'జెర్సీ', 'గ్యాంగ్ లీడర్' చిత్రాలకు అనిరుధ్ మ్యూజిక్ డైరెక్టర్ గా పనిచేశాడు. నెక్ట్స్ రాబోయే 'ప్యారడైజ్' కూడా ఇతడే సంగీతమందించబోతున్నాడు. అలా వీళ్లిద్దరి మధ్య ఉన్న బాండింగ్ దృష్ట్యా హిట్ 3లో అనిరుధ్ పాట పాడినట్లున్నాడు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com